టమోటో ధరలకు రెక్కలు

30 కిలోల టమోటా క్రెట్ 3900 వేలు రూపాయిలు

విశాలాంధ్ర-మదనపల్లె రురల్ : టొమోటో ధరలకు రెక్కలు వచ్చాయి. దింతో వాటిని కొనుగోలు చేయడానికి వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. శని వారంమదనపల్లె టొమోటో వ్యవసాయ మార్కెట్ కమిటీ లో 10 కేజిల టమోటా ధరలు ఇలా వున్నాయి. నాణ్యమైన మొదటి రకం టొమోటో లు కనిష్ట ధర 1090 రూపాయిలు, గరిష్ట ధర 1260రూపాయిలు కాగా సగటు ధర 1200 రూపాయిగా పలికాయి. 2వ రకం టొమోటోలు కనిష్ఠ ధర 860 రూపాయిలు గరిష్ట ధర 1050 రూపాయిలు, సగటు ధర 1000 రూపాయిలు గా నమోదైయ్యాయి. నేడు మార్కెట్ కు మొత్తం 750 మేట్రిక్ టన్నులు మాత్రమే వచ్చాయి. దింతో దిగుబడులు తగ్గడం తో ధరలు అమాంతం పెరిగాయి. గడిచిన నెల రోజులకు పైగా టొమోటో ధరలు నిలకడ ఉంటు క్రమంగా పెరగడం కనిపించింది. అయితే మార్కెట్ కు వచ్చే దిగుబడులు పడిపోవడం, డిమాండ్ అధికంగా ఉండటం తో శుక్రవారం ఈ సీజన్ లోనే అత్యంత గరిష్ట ధర నమోదైంది. ఇందులో భాగంగా 30 కిలోల క్రెట్ ధర లు గరిష్టంగా 3700 రూపాయిలు గాను, కనిష్టంగా 3 వేల రూపాయిలు గా నమోదు కావడం జరిగింది. ఈ ధరలపై మార్కెట్ కు వచ్చిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తుంటే, టమోటాలను కొనుగోలు చేస్తున్న వినియోగదారులు మాత్రం ధరాఘాతంతో ఆందోళన చెందుతున్నారు.

జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర అభివృద్ధి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని 20వ డివిజన్ కార్పొరేటర్ మాధవి, డివిజన్ ఇంచార్జ్ రంజన్ రెడ్డిలు అన్నారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు కడప నగరం నలుమూలల అభివృద్ధి చెందిందని వారు తెలిపారు. అదే క్రమంలో 20 డివిజన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేశామని తెలిపారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, మేయర్ సురేష్ బాబు, కమీషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఐఏఎస్ వారి సహాయ సహకారాలతో డివిజన్ అభివృద్ధి చేశానని తెలిపారు. సొంత నిధులతో రాజు పార్క్ నందు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటి ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతులమీదుగా చేయనున్నట్లు తెలిపారు. మా డివిజన్ నందు 2 27 పెన్షన్లు ప్రతినెలా ఒకటో తేదీన ఇంటి వద్దకు చేరుస్తున్నామని తెలిపారు. మా డివిజన్లోని ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి రెండు వందల అరవై ఇళ్లను మంజూరు చేయించామని తెలిపారు. వీటితో పాటు అర్బన్ హెల్త్ సెంటర్‌ను కూడా ప్రారంభించి ప్రజల ఆరోగ్య అవసరాలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహాయ సహకారాలతో మా డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

భగవంతుడి ప్రతిరూపమే వైద్యుడు: డాక్టర్ తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: భగవంతుడి ప్రతిరూపమే వైద్యుడని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని వేంపల్లెలో వైద్యుడు ఎస్ఎఫ్ బాషాను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న, పశ్చిమబెంగాల్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పశ్చిమబెంగాల్ రాష్ట్ర నవనిర్మాత స్వర్గీయ డాక్టర్ బిసి రాయ్ జ్ఞాపకార్థం ఆయన జయంతి ఒకటో తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకోవడం మనందరి అదృష్టమన్నారు. భగవంతుడి ప్రతిరూపమని అందుకే వైద్యో నారాయణ హరి అన్నారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ఎఫ్ బాషా అందించిన సేవలను శ్లాఘించారు. డాక్టరుగానే కాకుండా సంఘసేవకుడిగా, రాజకీయ నాయకుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, విద్యాసంస్థల అధినేతగా నిరాడంబర జీవితాన్ని గడుపుతూ సమాజానికి ఆదర్శంగా నిలవడం ఎంతో అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ వైద్యుల సేవలను గుర్తుపెట్టుకోవాలని ఆయన కోరారు.

తులసిరెడ్డికి ఘన సన్మానం

వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో ఇరవై సూత్రాల అమలు కార్యక్రమం మాజీ చైర్మన్, ప్రస్తుతం పీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసిరెడ్డిని ఆ పార్టీ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు తులసిరెడ్డిని దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం మాట్లాడుతూ ఇరవై సూత్రాల అమలు కార్యక్రమం సందర్భంగా తులసిరెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. అనంతరం ఆ పార్టీ నాయకులు తులసిరెడ్డి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అల్లా బకాష్, చీకటి చార్లెస్, పూలనజీర్, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, నరసింహారెడ్డి, రాఘవయ్య, బద్రి, బాలం సుబ్బరాయుడు, రామకృష్ణ, చెన్నకేశవ, శివ, శివారెడ్డి, దినకర్, అమీర్‌బాషా, ఓబులేసు, గంగాధర్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ వెంకటసుబ్బయ్య పుట్టినరోజు వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ ఎస్టీ కార్పొరేషన్ కార్యాలయాల్లో కొలువురు ఉద్యోగులు వివిధ పార్టీల నాయకులు మధ్య కేక్ కట్ చేసిన వెంకటసుబ్బయ్య సిబ్బందికి నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా వైకాపా ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివెళ్ల జఫన్యా, నాయకులు మూరతోటి విజయ్ కుమార్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించడంలో డాక్టర్ వెంకటసుబ్బయ్య కృషి గొప్పదన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని దళిత గిరిజనులకు మేలు చేసే చూడాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ వెంకటసుబ్బయ్యను నాయకులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మల్లేపల్లి ప్రశాంత్ వెస్లీ జ్యోతి ప్రశాంత్ ఇరగయ్య,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజాసమస్యలు పరిష్కారం:శెట్టిపల్లి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె సచివాలయం-3, నర్సన్నపల్లె గ్రామంలో జగనన్నా సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్నా సురక్ష ద్వారా సమ్యలను పరిష్కరించేందుకు ప్రతి వాలంటీర్లు అధికారుల ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయాలన్నారు. అనంతరం 21లబ్ధిదారులకు సర్టిఫికెట్లన్న అందించారు.

జనగన్నా సురక్ష కార్యక్రమానికి నిరసన సెగలు:

మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె సచివాలయం-3పరిధిలోని నర్సన్నపల్లె గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశఫెట్టిన జగనన్నా సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడంతో ప్రజలు నిరసన సెగలు వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి సమస్యలు ఉన్నాయని, సిమెంట్ రోడ్డు, మురికినీరు ఆ వీధిలో వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. నర్సన్నపల్లె ఎస్సీ కాలనీకి

గత కాంగ్రేస్ ప్రభుత్వం 2007లో ఎస్సీల కుటుంబానికి ఎకరా 50సెంట్లు భూములు పంపిణీ చేశారని వారికి సబ్‌డివిజన్ భూములు చూపించకపోవడం పలుమార్లు ప్రజాప్రతినిధులుచ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించకపోవడం బాధాకరంగా ఉందని, సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను నిలదీశారు. సమాధానం ఇవ్వకుండా మాట దాటవేశారని వారు ఆందోళణ వ్యక్తం చేశారు.

చదువుతోనే ఉన్నత స్థాయికి వెళ్లడం సాధ్యం: ఓఎస్డీ

విశాలాంధ్ర-లింగాల: చదువుతోనే ఉన్నత స్థాయికి వెళ్లడం సాధ్యమని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. లింగాల మండలం పెద్దకుడాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం గత ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలల్లో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఓఎస్డీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఎంతో మంది ఉన్నతస్థాయికి వెళ్లారని, మీరు కూడా పట్టుదలతో బాగా చదివితే అదే తరహాలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. ఇదే పాఠశాలలో చదువుకున్న గ్రామానికి చెందిన పెద్దమల్లు చంద్రహాసరెడ్డి ఉన్నతస్థాయికి వెళ్లి అమెరికాలో స్థిరపడటం హర్షించతగ్గ విషయమన్నారు. పెద్దకుడాల ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతి చదివి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలల్లో భావన, సృజన, ప్రకాష్‌లకు వైసీపీ సాంకేతిక సలహాదారులు పెద్దకుడాలకు చెందిన పెద్దమల్లు చంద్రహాసరెడ్డి ల్యాప్‌టాప్, ట్యాబు, ఫోన్‌లు అందజేశారు. అలాగే పాఠశాలకు రూ.5లక్షలు విలువైన 10 కంప్యూటర్లు, పది బల్లలు, 10 కుర్చీలు వితరణగా అందజేశారు. సామాజిక సేవా తత్పరుడు జనార్ధన్‌రెడ్డి కూడా విద్యార్థులకు రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు చొప్పున నగదు ప్రోత్సాహం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అమృతారెడ్డి, జెడ్పీటీసీ పుష్ప, స్పెషలాసీసరు మల్లికార్జున, తహశీల్దార్ లక్ష్మినారాయణ, ఎంపీడీఓ సురేంద్రనాథ్, సర్పంచు శ్రీదేవి, వైసీపీ మండల కన్వీనరు సుబ్బారెడ్డి, ఎంఈఓ నారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నా సురక్ష ద్వారా సమస్యల పరిష్కారం:రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జగనన్నా సురక్ష ద్వారా ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలు పరిష్కారం అవుతున్నాయని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం 1మరియు 2వార్డులలో జగనన్నా సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్నా సురక్ష కార్యక్రమం ఏర్పాటుచేసి 11రకాల సేవలను ఉచితంగా అందచేయడం ఎంతో హర్షనీయం అన్నారు. ఈ సంధర్భంగా జగనన్నా సురక్ష ద్వారా మంజూరైన ఇన్‌కం సర్టిఫికెట్టు, క్యాస్ట్ సర్టిఫికెట్లను లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, కౌన్సిలర్లు సరోజమ్మ, దార్శల భారతి, ద్వార్శల గురివిరెడ్డి, ద్వార్శల గురునాథ్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటరమణయ్య, పోరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించి లబ్దిదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బీరం విద్యాసంస్థలో విద్యార్థి మృతిపై విచారణ జరిపించాలి:సిపిఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : బీరం విద్యాసంస్థల్లో విద్యార్థి మృతిపై విచారణ జరిపించాలని, విద్యార్థి కుటుంబానికి నష్టపరిహారం అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. లక్షల రూపాయలు ఫీజులు చెల్లించి మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తారు అనుకుంటే పిల్లలను హింసించి శవాలను అప్పజెప్తారా అని ప్రవేట్ విద్యా సంస్థల్లో విద్యార్థుల మృతి కారణాలేంటి జిల్లా విద్యా వ్యవస్థ ఏం చేస్తుందన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారి ప్రవీణ్ ప్రకాష్ జిల్లా పర్యటనలో ఉండగా ఒక ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థి మృతి చెందితే జిల్లా విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థి మృతి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆందోళన చేసిన విద్యార్థి సంఘ నాయకులపై పోలీసులు లాఠీ చార్జీ చేయడంలో అర్థం ఏంటి అన్నారు. పోలీసులు విద్యాసంస్థల అధిపతితో కుమ్మక్కయ్యారా అన్నారు. విచారణ చేయించాల్సిందేనని జిల్లా పోలీస్ అధికారులు తక్షణం విచారించి బాధిత కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు ఆ కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగితే విద్యార్థి మృతి కారణమైన విద్యాసంస్థల అధిపతితో పాటు ఫిజికల్ డైరెక్టర్ ను ఏ మాత్రం అరెస్టు చేయకుండా అది ప్రశ్నించిన విద్యార్థి ప్రజా సంఘాల నాయకులపైన లాఠీచార్జి చేయడంలో అర్థం ఏంటని ప్రశ్నించారు. తక్షణం విద్యాశాఖ అధికారులు జిల్లా పోలీసు అధికారులు బీరం విద్యాసంస్థల వద్ద జరిగిన ఈరోజు ఘటన పైన విచారణ చేపట్టాలని అందుకు బాధ్యులైనటువంటి విద్యాశాఖ అధికారులపైన పోలీసు అధికారులపైన తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫిజికల్ డైరెక్టర్ చితకబాదడంతో మృతి చెందిన సోహెల్ కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని తక్షణం జిల్లా విద్యాశాఖ అధికారి బీరం విద్యాసంస్థల గుర్తింపును రద్దుచేసి విద్యా సంస్థను మూసివేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధపడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.

బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థను సీజ్ చేయాలి

విద్యార్థి మృతి బాధిత యాజమాన్యంను అరెస్టు చేయాలి-విద్యార్థి కుటుంబానికి 50 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి

యూత్ కాంగ్రెస్ డిమాండ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఖాజీపేట మండలం కొత్త నెల్లూరు గ్రామం దగ్గర బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థలో ఆరో తరగతి చదువుకుంటున్న సోహెల్ మృతికి కారణమైన యాజమాన్యం అరెస్టు చేయాలి పాఠశాలను సీజ్ చేయాలని విద్యార్థి కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని భారత ప్రజాతంత్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్ డిమాండ్ చేశారు. విద్యార్థుల బాగోగులు పక్కనపెట్టి, వేలకు వేలు లక్షలాది రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఈ క్యాంపస్ లో ఇంటర్మీడియట్, స్కూలు, హాస్టల్, నీట్ కోచింగ్ రకరకాల పేర్లతో నడుపుతూ లక్షలాది రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పీక్క తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరో తరగతి చదువుతున్న సోహెల్ మృతి బాధాకరమని తెలిపారు. విద్యార్థి తొడకు గాయమైనట్లు ఉన్నదన్నారు. ఈ సంస్థలను అధికారులు పర్యవేక్షణ జరగకపోవడం వల్లనే బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల యాజమాన్యానికి అడ్డు, అదుపు లేకుండా వ్యవహరించడం దుర్మార్గమని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థను వెంటనే సీజ్ చేసి అందుకు కారకులైన యాజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు కాయకష్టం చేసి పిల్లలు బాగుండాలని లక్షలాది రూపాయలు చెల్లిస్తే చివరికి విద్యార్థుల ప్రాణాలు ఇంటికి రావడం ఘోరమన్నారు. అంతేకాకుండా ఒకే క్యాంపస్ లో అన్ని రకాల కోర్సులు నడుస్తూ ఉంటే అధికారులు నిమ్మకు నీరెత్తడం ఇందుకు నిదర్శనం అని తెలిపారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, డీఈవో రాఘవరెడ్డి ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం కాకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను పర్యటించాలని డిమాండ్ చేశారు.

సమస్యల పరిష్కరానికే 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర -మైలవరం : ప్రజా సమస్యలను గ్రామ సచివాలయ పరిధిలో అక్కడికక్కడే అధికారుల సమక్షంలో పరిస్కారం చూపడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్.జగన్ మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమన్ని ప్రవేశ పెట్టారని జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. శనివారం ఉదయం మండల కేంద్రమైన మైలవరం లోని గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డి ఓ మాట్లాడుతూ ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఎవరికైన రాకుంటే గ్రామ సచివాలయం లో దరఖాస్తు చేసుకుంటే వెంటనే సమస్య పరిస్కారం అవుతుందని తెలిపారు. అధికారులు ప్రజల సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబందించిన అధికారులను ఆర్డీఓ ఆదేశించారు.అనంతరం మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలు దరఖాస్తు చేసుకున్న వివిధ రకాల సర్టిఫికెట్స్ కు సంబందించిన 220 సర్టిఫికెట్స్ వెంటనే ఉచితంగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమమును స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్ పరిశీలించారని ఎంపీడీఓ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపిడిఓ రామచంద్రారెడ్డి, జడ్పీటీసీ మహాలక్ష్మి, సర్పంచ్, ఎంపిటిసి, అధికారులు పాల్గొన్నారు.

కేఎస్ఆర్ఎంలో ఘనంగా స్నాతకోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో బీ.టెక్ 2019 -23 బ్యాచ్ వివిధ బ్రాంచీలలో పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులకు 6వ స్నాతకోత్సవాన్ని జులై 1వ తేదీ శనివారం నాడు కళాశాల కే.ఓ.ఆర్.సభా సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఎం.వెంకట రమణమూర్తి సంచాలకులు డీప్ ఓషన్, మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్, సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ ఢిల్లీ వారి ద్వారా విద్యార్థులకు పట్టాలను అందించడంతో పాటు, బ్రాంచ్ వారీగా సివిల్ విభాగములో (రాగి దివ్య), ఈఈఈ విభాగంలో (డీ. కరిష్మా), మెకానికల్ విభాగంలో ఎం.కిరణ్ కుమార్, ఇసిఈ విభాగంలో (వి.యువరాజు), సీయస్‌సి విభాగంలో (ఎం.హరిస్వర్ రెడ్డి) లకు, కాలేజ్ టాపర్ ఈఈఈ విభాగం విద్యార్థినీ (డి.కరిష్మా)కి ప్రశంసా పత్రం, మెడల్ అందించారు. అనంతరం కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం సోలార్ టూ వీలర్ బైక్ పార్కింగ్ ఏర్పాటు, వై ఫై ఎనేబుల్ క్యాంపస్, ప్రముఖ దిగ్గజ సంస్థ జీఎన్‌డి సొల్యూషన్స్ రెండవ బ్రాంచ్‌ని ఏర్పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యానికి, అధ్యాపక బృందానికి తమ పిల్లలను ఉత్తమ పట్టభద్రులుగా తీర్చిదిద్దడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రత్యేక కృతజ్ఞలతో పాటు, సంతృప్తినీ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్ మోహన్ రెడ్డి, కరస్పాండెంట్, సెక్రెటరీ అండ్ ట్రేసరరీ శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ, జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నామిని డాక్టర్ ఎస్. వసుందర, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.ఎస్.ఎస్ మూర్తి, కేఎల్ఎం మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం..వి. రత్నమ్మ, వివిధ విభాగాల అధిపతులు, డీన్‌లు, ప్రోగ్రాం కన్వీనర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ పి.కిషోర్ కుమార్ రెడ్డి, వారి యొక్క సిబ్బంది, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాన్ని తనిఖీ చేసిన రిజిస్ట్రార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వ విద్యాలయం లోనీ వంటశాల, బాయ్స్ హాస్టల్ ను శనివారం రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన బాయ్స్ హాస్టల్లోని వంటశాల, స్టోర్ రూమ్, విద్యార్థుల గదులను పరిశీలిస్తూ కలియతిరిగారు.డైనింగ్ హాల్లో మధ్యాహ్నం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. అక్కడే భోజనం చేస్తున్న విద్యార్థులను భోజనం అందుతున్న స్థితిగతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన మెనూ పాటిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని వార్డెనుకు సూచించారు. మన ఇండ్లలో వంట చేసుకునే విధంగానే హాస్టల్ భోజనం రుచికరంగా వండాలని వంటచేసే సిబ్బందికి ఆదేశించారు. స్టోర్ రూమ్ లో బియ్యం ఇతర వస్తువులను శుభ్రంగా భద్రపరచాలని స్టోర్ రూం ఇంచార్జ్ కు ఆదేశించారు.విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా హాస్టల్ సిబ్బంది, వంట మనుషులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు సేవలందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వై.పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ జెండా రూపకర్త పింగళిని మరవకూడదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం జనవరి 26 రిపబ్లిక్ డే రోజున మనం ఎంతో గౌరవంగా జాతీయ పతాకాన్ని ఎగరవేస్తాం కానీ ఆ పతాకాన్ని తయారు చేసిన పింగళి వెంకయ్యను మరవకూడదని టిడిపి కడప సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య అన్నారు. జూలై నాలుగో తారీఖున పింగళి వర్ధంతి ఆగస్టు రెండో తారీఖున వారి జయంతి ఉత్సవాలను జిల్లా అధికారులచే ప్రభుత్వపరంగా ఘనంగా నిర్వహించాలని కొండ సుబ్బయ్య కోరారు. ఈ సందర్భంగా రాయల్ కరీం సేవ సమితి అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరిముల్లా పింగళి యొక్క చిత్రపటమును కొండా సుబ్బయ్య చేతుల మీదుగా కడప నగరంలోని నగరపాలక ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి హెడ్మాస్టర్ ఖాదర్బాషాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు నాదెళ్ల దస్తగిరి, పాఠశాల ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, కిరణ్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

విశాలాంధ్ర - కడప కలెక్టరేట్ : ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రముఖ డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. శనివారం నాడు స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా సమితి (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాలు మానసిక స్థితిపై ప్రభావం చూపడమే కాకుండా శరీరంలోని కేంద్ర నాడీ వ్యవస్థ పై పనిచేసే అన్ని అవయవాలపై అస్తవ్యస్తం చేస్తాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు చేతుల్లో ఉందని యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతొ వెలగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ శంకర్‌రెడ్డి,పర్వీన్ మరియుకళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

6న సదరం స్లాట్ బుకింగ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 6వ తేదిన సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి జూలై, ఆగస్టు, సెప్టెంబర్ బుకింగ్ చేసుకోవడానికి స్లాట్‌లు అందుబాటులో ఉన్నాయని ఆంధ్రప్రదేష్ మదర్‌థెరిస్సా సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షాకీర్‌హుస్సేన్ పేర్కొన్నారు. స్లాట్‌లు అందుబాటులో ఉన్నాయని అవకాశం కల్పిస్తున్నట్లు ఆంధ్రప్రదేష్ వైద్యవిధాన పరిషత్ కమీషనర్ తెలియపరచాలని తెలిపారు. ఆంధ్రప్రదేష్‌లో అన్ని జిల్లాల్లోని అర్హులైన దివ్యాంగులు తమ సమీప గ్రామ, వార్డు సచివాలయాలు, మీసేవ కేంద్రాలలో బుకింగ్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

పబ్లిసిటి కోసం ప్రవీణ్ ప్రగల్భాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఏదో ఒక రకంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని విమర్శించడమే పనిగా టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి పెట్టుకున్నారని కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొర్రపాడు రోడ్డులోని రాజన్న భోజనం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరికూటి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఎమ్మెల్యేపై లేని పోని విధంగా ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. నియోజికవర్గంలో శాంతిని చిన్నాభిన్నం చేసేందుకు ప్రవీణ్ ప్రగల్భాలు పలికారని తెలిపారు. నియోజికవర్గంలోని సమస్యల గురించి ఏనాడు ప్రెస్‌మీట్‌లలో ప్రజలకు ఉపయోగపడే సమస్యలపై ఏనాడు మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. మురికి కాలువలు, దోమల నివారణకు, వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. ఎంతసేపే మట్కా, గుట్కా మద్యం, జూదం అంటూ మాట్లాడటమే తప్ప ప్రజలకు ఉపయోగపడే ఒక అంశంపై కూడ మా ఎమ్మెల్యేతో పోరాడినట్లు ఎక్కడైన ఉందా అని ప్రశ్నించారు. తన రాజకీయ ఉనికి కాపాడుకోవడానికి తప్పితే అతని వల్ల ప్రజలకు ఒనగూరేదేమిటో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయిందన్నారు.

అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురంలోని గోర్ల శ్రీనివాసులు, శకుంతల కుమారుడు వెంకట తనీష్‌రెడ్డి, కుమార్తె వెంకట తన్విల పుట్టినరోజు సందర్భంగా ముద్దనూరు మండలంలోని మంగపట్నం నందు గల మానసిక వికలాంగుల ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

మండల రెవెన్యూ సిబ్బంది అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి: సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప మండలంలో రోజు రోజుకు రెవిన్యూ సిబ్బంది అవినీతి విచ్చలవిడి అయిపోయిందనీ మృత్యుంజయకుంటలో పునర్నిర్మాణాల కోసం, పాత కడప, చిన్నచౌకు, రామరాజు పల్లె తదితర గ్రామ పొలాల్లో భూములు ఆన్లైన్లో నమోదులో రెవెన్యూ సిబ్బంది అవకతవకలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి కేసి.బాదుల్లా డిమాండ్ చేశారు. శనివారం హెూచిమిన్ భవన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ మృత్యుంజయ కుంటలో ఇటీవల కాలంలో పునర్నిర్మానాలు చేపడుతున్న లబ్ధిదారుల దగ్గరికి రెవెన్యూ అధికారులు వెళ్లి సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం మునక ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టవద్దని నగరపాలక సంస్థలోని సిటీ ప్లానింగ్ అధికారులకు తెలియకుండానే పనులు నిలుపుదల చేసి బేరం కుదుర్చుకొని నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన సంఘటనలు ఉన్నాయన్నారు. ప్రస్తుత సర్వేయర్స్ ప్రభుత్వ భూములను కూడా సర్వే చేసి చూపించలేని దౌర్భాగ్య పరిస్థితి ఉందన్నారు. ప్రైవేట్ భూములు సర్వేచేసి చూపించడలో ఉన్నశ్రద్ధ పేదలకు భూములు చూపించటంలో లేదని పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడ్డారన్నారు. వీటిపై విజిలెన్స్అధికారులతో దర్యాప్తు నిర్వహించాలని వారు కోరారు. గతంలో తహశీల్దార్లుగా పనిచేసిన కాలంలో రేవెన్యూ రికార్డ్స్ ప్రస్తుత తాసిల్దార్ రికార్డ్స్ పైన విచారణ జరిపించేందుకు కలెక్టర్, ఆర్డీఓ దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కే. మునయ్య పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రయోజనాలు: చైర్మన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా చేపట్టిన పనులు ప్రజలకు ప్రయోజనకరంగా ఉన్నాయని స్థానిక మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కార్యక్రమం తొలిరోజు పురపాలిక పరిధిలోని రాణివనం 1వ సచివాలయంలో సభ జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ డాక్యుమెంట్లు, సర్టిఫికెట్ల జారీ, అప్‌డేట్‌తో సహా ప్రభుత్వ సేవలను ఇక్కడికిక్కడే సౌకర్యవంతంగా ఎలాంటి సేవా రుసుము లేకుండా పొందే అవకాశం లభించిందన్నారు. సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయనవసరం లేకుండా సురక్షద్వారా వాటిని అందించడం జరుగుతోందన్నారు. కాగా సమావేశంలో రాణివనం ప్రాంత మహిళలు రైల్వే ప్రహరీగోడ సమస్యను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రహరీ నిర్మాణంతో అటూ, ఇటూ రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిన విషయాన్ని వారు గుర్తుచేస్తూ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై చైర్మన్ స్పందించి కడప ఎంపీ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇరువురు మహిళలు పక్కా గృహం, ఒంటరి మహిళ పింఛన్ మంజూరు చేయాలని కోరగా వీరి సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా చూడాలని సచివాలయ, వాలంటీర్లను చైర్మన్ ఆదేశించారు. అంతకుముందు ఆయావార్డుల కౌన్సిలర్లు మహమ్మద్‌అలీ, ప్రశాంత్ ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, మేనేజర్‌పుల్లయ్య, డీపీఓ వినోద్‌రెడ్డి, మెప్మా సీఓ వసంత్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, ఆయా వార్డుల వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు : ఎమ్మెల్యే రవిరెడ్డి

విశాలాంధ్ర-చెన్నూరు : అర్హులందరికీ ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే వచ్చి అధికారులు అందిస్తున్నారని కమలాపురం ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని బలసింగనపల్లె గ్రామసచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కొంత మంది ప్రజలకు సేవలు అందక మిగిలిపోయి ఉంటే అలాంటి వారిని గుర్తుపెట్టుకొని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సేవలందించేందుకు ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి చేపట్టడం జరిగిందన్నారు. ఈ సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు 9 రకాల సేవలందుతాయని ఒకరోజులోనే వారికి ఆ సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ చైర్మన్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, అటవీశాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మీ, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, కన్వీనర్ జీఎస్ భాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆర్ఎస్ రెడ్డి(చిన్న), టౌన్‌కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, యువ నాయకులు రఘురామిరెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ చంద్రయాదవ్, మండల వ్యవసాయ అధ్యక్షులు ఎర్రసాని మోహన్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, ఎంఆర్ఓ సరస్వతి, ఎంపీడీవో సురేష్‌బాబు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దళితుల మాన ప్రాణాలకు రక్షణ కల్పించాలి:టిడిపి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దళితుల మాన ప్రాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ అలంకానిపల్లి లక్ష్మిరెడ్డి అన్నారు. శనివారం కడప నగరంలోనీ అంబేడ్కర్ విగ్రహం వద్ద టిడిపి ఎస్సి సెల్ అధ్యక్షుడు గన్నేపాటి మల్లేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దళిత ద్రోహి అని, రాష్ట్రంలో ఎక్కడ లేని సంస్కృతి పెట్టి దళితుల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా చేశార న్నారు. చట్టసభల్లో ఉండే వ్యక్తి తన డ్రైవర్ దళితుడు ను చంపి డోర్ డెలివరీ చేశాడంటే దళితులకు ఎలాంటి రక్షణ ఉందొ అర్థం చేసుకో వచ్చనీ ఆయన తెలిపారు. అనంతరం గన్నేపాటి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రక్షణ కరువైంది అన్నారు. కడప జిల్లా సింహాద్రిపురం లో దళితుడైన కృష్ణయ్య ను హత్య చేశారన్నారు. దళితులకు రక్షణ కల్పించలేని వ్యక్తి ముఖ్యమంత్రి గా అవసరమా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా దళితులకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, కొమ్మలపాటి సుబ్బరాయుడు, గడ్డం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ..

అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలనేదే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ.. వంద శాతం సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందాలనే ప్రధాన ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం.. "జగనన్న సురక్ష" అనే కార్యక్రమాన్ని అమలు చేస్తోందని.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని 1, 2, 13, 40వ డివిజన్లలోని 8 సచివాలయాల్లో.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా.. నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి "జగనన్న సురక్ష" శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరి నోటా కూడా.. ప్రభుత్వ పథకాల ఫలాలు అందలేదనే మాట రాకూడదని అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. "జగనన్న సురక్ష" కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి.. ప్రభుత్వ పథకాలు, సేవలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. గత వారం రోజులుగా జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో వాలంటీర్లు ఇంటింటి సర్వే చేసి.. అవసరమైన సేవలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారన్నారు. వాటిని సచివాలయాల వారీగా "జగనన్న సురక్ష" శిబిరాల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం తహసీల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయన్నారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన.. ఇలా వివిధ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు "జగనన్న సురక్ష" కార్యక్రమం జరుగుతుందని...ఇంకా ఏవైనా సందేహాలు ఉంటే.. 1902 నంబరుకు కాల్ చేసి "జగనన్నకు చెబుదాం" ద్వారా ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ విజ్ఞప్తులను నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, చెన్నయ్య సుబ్బారెడ్డి రామ లక్ష్మణ రెడ్డి స్థానిక తహశీల్దార్ శివరామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంసాగర్ నీటిని కాల్వలకు విడుదల చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుండి ఎడమ, కుడి కాలువకు రైతులకు పంట పొలాలకు సాగునీరు విడుదల చేసిన మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, తెలుగుగంగ అధికారులతో కలిసి 100క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అనంతరం బ్రహ్మంసాగర్ అతిధి గెస్ట్‌హౌస్‌లో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షాన, రైతులకు ఖరీఫ్ సీజన్లో పంటల కొరకు బద్వేల్ నియోజికవర్గం, మైదుకూరు నియోజికవర్గం ప్రాంతాలకు పంటలకు నీరు అందించే విధంగా రైతులు అడగడంతో వారికి నీరును విడుదల చేయడం జరిగిందని, గత ప్రభుత్వం బ్రహ్మంసాగర్‌కు 5టీఎంసీలు పెట్టిందన్నారు. వైకాపా అధికారం లోకి రాగానే వెలుగోడు ప్రాజెక్టు ద్వారా నుండి ఎస్ఆర్‌వన్ఎస్ఆర్‌టు బ్రహ్మంసాగర్‌కు 17టీఎంసీల నీరు నిలబెట్టిన ఘనత వైకాపా ప్రభుత్వందే అన్నారు. కొన్ని లీకేజీ పనులను పూర్తి చేసి నీటిని నింపామన్నారు. కొన్ని పనులు ఉన్నాయని వాటిని కూడ పూర్తి చేసి ఆగస్టు నాటికి బ్రహ్మంసాగర్‌కు మళ్లి నీర్లు తెస్తామన్నారు. పంట కాలువలు కూడ పూర్తి చేసేందుకు అధికారుల ద్వారా ఎస్టిమేషన్ పంపించడం జరిగిందని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. మైదుకూరు, బద్వేల్ నియోజికవర్గానికి ఈ బ్రహ్మంసాగర్ నుండి 1,50,000 ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ప్రస్తుతం బ్రహ్మంసాగర్‌లో 10.4టీఎంసీల నీరు ఉందని రెండు కాలువలకు 100క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. నియోజికవర్గంలోనే పసుపు రైతులకు గిట్టుబాటు ధర క్వింటాకు రూ.6500 ధర కల్పించామని, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో రూ.1.8కోట్లు నిధులు విడుదల చేశామన్నారు. అనంతరం తెలుగుగంగ అధికారులతో బ్రహ్మంగారి మఠం మండల పరిధిలో ఉన్న రేకులకుంట పంచాయతీలోని బాలాజి నగర్, ఆర్‌అండ్‌ఆర్ సెంటర్ కింద నీటిని విడుదల చేయాలన్నారు. ప్రతి గ్రామానికి బ్రహ్మంసాగర్ నీరు సురక్షిత మంచినీళ్లను అందించే విధంగా చూడాలని, క్లోరైడ్ వాటర్ సమస్య లేకుండా చూడాలన్నారు. రోడ్లు సమస్యలపై అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం జడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవిందారెడ్డి, మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి, సోమిరెడ్డిపల్లె సర్పంచ్ రామయ్య, సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం చైర్మెన్ సుబ్బారెడ్డి, తెలుగుగంగ యస్‌సీ వెంకటరామయ్య, ఈఈలు శివారెడ్డి, బాలాజిరావు, డీఈలు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, వరప్రసాద్, జాగీరు సాయి, రంగనాథ్, శ్రీకాంత్, ఏఈలు వైకాపా నాయకులు మేకల రత్నకుమార్‌యాదవ్, రాజానాయుడు, పాలరామిరెడ్డి, జోగయ్య, నాగర్జున, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా అర్హులకు సంక్షేమ పథకాలు:ఓఎస్డీ

విశాలాంధ్ర-లింగాల: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు అవకాశం లభించిందని ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పెద్దకుడాల గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా చాలా వరకు పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఇంకా ఎవరైనా నిరుపేదలుగా ఉంటూ సంక్షేమ పథకాలకు అర్హత పొందని వారిని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గుర్తించి వారికి కూడా సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. పెద్దకుడాల గ్రామ సచివాలయ పరిధిలో 1308 గృహాలకు సంబంధించి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. సర్వేలో ప్రజలకు అవసరమైన వివిధ రకాల 311 ధ్రువీకరణ పత్రాలను జారీచేయడం జరిగిందన్నారు. ఈ ధ్రువీకరణ పత్రాలను ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డి ప్రజలకు అందించడం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమృతారెడ్డి, జెడ్పీటీసీ పుష్ప, ప్రత్యేక అధికారి మల్లికార్జున, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ సురేంద్రనాథ్, వైసీపీ మండల కన్వీనరు సుబ్బారెడ్డి, వైసీపీ సాంకేతిక సలహాదారు చంద్రహాసరెడ్డి, వైసీపీ నాయకుడు బాబురెడ్డి, అక్కులుగారిపల్లి, పెద్దకుడాల, రామన్నూతలపల్లి, చిన్నకుడాల గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

రంగసముద్రంలో జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : రంగసముద్రం పంచాయతీ సచివాలయం వన్‌లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి, ఎమ్మెల్యే దాసరి సుధా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మరింత మేలు చేసేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులకు పరిష్కారం జరిగేలా జగనన్న సురక్ష కార్యక్రమం ఉపయోగపడుతుందని సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రంగసముద్రం పంచాయతీలో 950 అప్లికేషన్లు వచ్చాయని వాటన్నిటిని స్క్రూటీ చేసి లబ్ధిదారులందరికీ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. కొంతమంది లబ్ధిదారులకు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు పత్రం అందజేశారు. పంచాయతీరాజ్ సెక్రెటరీ నాగార్జున రెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ఎంపీడీవో చంద్రమౌళి, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంపీటీసీ కల్వకుర్ రమణ, యువజన విభాగం అధ్యక్షులు గిరి ప్రణీత్ రెడ్డి, వైస్ ఎంపీపీ సి భాషా, రాజశేఖర్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కాజీపేట మండలం కొత్త నెల్లూరు గ్రామం దగ్గర బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థలు నడుస్తున్నాయి. ఈ సంస్థలో ఆరో తరగతి చదువుకుంటున్న సోహెల్ మృతిపై విచారణ చేసి అందుకు బాధ్యులైన బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా ఇన్చార్జి సగిలి గురప్ప, జిల్లా అధ్యక్షుడు డిఎస్ జయరాం ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఈ విద్యాసంస్థల యందు విద్యార్థుల బాగోగుల కన్నా వేలకు వేలు లక్షలాది రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఈ క్యాంపస్ లో ఇంటర్మీడియట్ స్కూల్ హాస్టల్ నీట్ కోచింగ్ రకరకాల పేర్లతో నడుపుతూ లక్షలాది రూపాయలు విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి పీక తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరవ తరగతి చదువుతున్న సోహెల్ మృతి బాధాకరమని తెలిపారు. విద్యార్థి తొడకు గాయమైనట్లు ఉన్నదన్నారు. ఈ సంస్థలను అధికారులు పర్యవేక్షణ జరగకపోవడం వలన బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల యాజమాన్యానికి అడ్డు అదుపు లేకుండా వ్యవహరించడం దుర్మార్గమని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల గుర్తింపును వెంటనే రద్దుచేసి అందుకు కారకులైన యాజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులు కాయకష్టం చేసి పిల్లలు బాగుండాలని లక్షలాది రూపాయలు చెల్లిస్తే చివరికి విద్యార్థుల ప్రాణాలు ఇంటికి రావడం గోరమన్నారు. అంతే కాకుండా ఒకే క్యాంపస్లో అన్ని రకాల కోర్సులు నడుస్తూ ఉంటే అధికారులు జోక్యం చేసుకొని విద్యార్థి సోషల్ మృతికి కారణమైన వారిపై చర్య తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

డాక్టర్లు దేవుడితో సమానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి వల్ల ఎంతోమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని డాక్టర్లు తమ ప్రాణాన్ని పణంగా పెట్టి ప్రజలకు సేవ చేసిన దేవుళ్ళని 44వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పఠాన్ ఖాజా పీర్ అన్నారు. శనివారం డాక్టర్స్‌డే సందర్భంగా కడప నగరంలో లైఫ్ లైన్ హాస్పి టల్ నందు డాక్టర్స్‌డే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా లైఫ్ లైన్ హాస్పిటల్ అధినేత షేక్ రబ్బాని భాషను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు రోజులలో డాక్టర్ షేక్ రబ్బానీ భాష ప్రజలకు మరింత సేవలు అందించాలని ప్రజలతో మమేకమై డాక్టర్ బతికే వన్నె తీసుకురావాలని కోరారు. ఇప్పటికే కరోనాలో మంచి వైద్య సేవలు అందించారని గుర్తింపు ఉన్న రబ్బానీ భాష మరింత పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రెహమాన్, దినేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు ఆటంకం కలిగితే చర్యలు:ఎస్సై

విశాలాంధ్ర - మైలవరం : గ్రామాలలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని మైలవరం యస్ఐ బండారు వెంకట కృష్ణయ్య హెచ్చరించారు. శనివారం ఉదయం మండల కేంద్రమైన మైలవరం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సైమాట్లాడుతు గ్రామాలలో గొడవలకు పాల్పడకుండా ప్రశాంతంగా ఉండాలని సమస్యలు ఏవైనా వస్తే తనకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యక్రమలకు పాల్పడే వారి పై నిఘా ఉంచి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకారం అందించాలని కోరారు.ఎర్రగుంట్ల టౌన్ నుం డి మైలవరంకు యస్ఐ కృష్ణయ్య బదిలీపై రాగా ఇక్కడ పనిచేస్తున్న యస్ఐ రామకృష్ణ పెద్దముడియం పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.

దారిద్ర్య నిర్మూలనకు ఇరవై సూత్రాలు

విశాలాంధ్ర-వేంపల్లె: దారిద్ర్య నిర్మూలనకు, సామాన్య మానవుడి జీవన ప్రమానాల పెంపు తదితర లక్ష్యాలు సాధించేందుకు ఇరవై సూత్రాల అమలు కార్యక్రమం ఎంతో దోహదపడిందని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975 జులై ఒకటో తేదీన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో ఇరవై సూత్రాల అమలు కమిటీని ప్రారంభించారన్నారు. ఇందులో 20సూత్రాలతో పాటు 160 సూచికలు ఉంటాయన్నారు. దారిద్ర్య నిర్మూలన, రైతులు, కార్మికులు, మహిళల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమం అందరికీ విద్య, వైద్యం ఇళ్ల స్థలాల కేటాయింపు తదితర అంశాలు ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి ఇరవై సూత్రాల అమలును పునరుద్ధరిస్తారని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఒక్కటే కాకుండా టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలకు మించి కాంగ్రెస్ మేనిఫెస్టో ఉంటుందన్నారు. కాంగ్రెస్‌పార్టీలో కొనసాగిన అన్ని రకాల పథకాలు తిరిగి పునరుద్ధరిస్తామని ఆయన వెల్లడించారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్ల మండలం రాజసాహెబ్ పేట పంచాయతీ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బద్వేల్ శాసన సభ్యురాలు డాక్టర్ దాసరి సుధమ్మ నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ జగనన్న నవరత్నాల నిర్వహణను గురించి విచారించారు. ఈ సందర్భంగా తిరువెంగళాపురంలో ప్రజలు తమకు గల స్థానిక సమస్యలను ఎమ్మెల్యేకి తెలియజేశారు. తమ బోర్లలో ఉప్పు నీరు వస్తున్నాయని మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. మెయిన్ రోడ్డు నుండి తమ ఊరి గమిలి వరకు ఉన్నటువంటి గ్రావెల్ రోడ్డుకు సిమెంట్ రోడ్డు శాంక్షన్ చేయవలసిందిగా కోరారు. సానుకూలంగా పరిశీలించి చేస్తామని చెప్పి స్పందించారు శాసన సభ్యురాలు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనను గ్రామ ప్రజలు ప్రశంసిస్తూ ఎమ్మెల్యే పనితీరును కూడా మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజశేఖర్, సచివాలయాల కన్వీనర్ కల్లూరి రమణారెడ్డి, నియోజకవర్గ యూత్ కన్వీనర్ చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గాజుల పల్లి జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఓబుళపతి, ఈశ్వర్ రెడ్డి, పుల్లలచెరువు పుల్లారెడ్డి, గాజులపల్లి రవిచంద్ర రెడ్డి, పుల్లారెడ్డి, సచివాలయం వాలంటీర్లు, సిబ్బంది, మండల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా అంగన్వాడీ భవనం

అద్దె భవనంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు

విశాలాంధ్ర-కడప : కడప జిల్లా సిద్ధవటం మండలం బొగ్గుల వారి పల్లె పంచాయతీ పరిధిలోని కొమరు నాయుని పల్లె గ్రామంలో అంగన్వాడీ కేంద్ర భవనం పూర్తి కాకపోవడంతో అద్దెభవనాల్లో సరిగా గాలి, వెలుతురు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా సంవత్సరాలుగా ఆ గ్రామానికి అంగన్వాడి కేంద్రం అద్దె ఇంట్లో కొనసాగుతుంది. గత 2018 అక్టోబర్ 25న స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కు పి వెంకట్ రెడ్డి అనేదాత తన రెండు సెంట్ల స్థలాన్ని తన తండ్రి పేరు మీద ఆ అంగన్వాడి సెంటర్ కు శాశ్వతంగా పేరు పెట్టాలని నిబంధనతో స్థలాన్ని ప్రభుత్వానికి అందజేయడం జరిగింది .2018 నవంబర్ 12న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో-ఆపరేటివ్ రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్ కడప డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాఖ అంగన్వాడి సెంటర్ భవన నిర్మాణానికి దాదాపు 7 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ భవన నిర్మాణానికి అనుమతి ఇవ్వడం జరిగింది .ఆ భవనాన్ని అదే గ్రామానికి చెందిన గుత్తేదారుడు నిర్మిస్తానని తెలపడంతో ప్రభుత్వం మూడు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంతో ఆ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. దీంతో భవనానికి ఏర్పాటు చేసిన కిటికీలు, దాలుబందరాలు తుప్పు పట్టి దెబ్బతింటున్నాయి. భవనానికి సంబంధించిన బిల్లులు అంద చేయాలని జిల్లా కలెక్టర్కు ,పిడికి అనేక పర్యాయాలు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని గుత్తేదారులు, గ్రామస్తులు, స్థలదాత పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బిల్లులు అందజేయాలని వారు కోరుతున్నారు.

CHANGE OF NAME

I GANJI LAKSHMI VENKATESH-WARAMMA, (NEW NAME), W/O. GANJI SREENIVASULU, R/O. H.NO. 20/947-3, CO-OPERATIVE COLONY, KADAPA, Y.S.R. DISTRICT. HAVE CHANGED MY NAME FROM LAKSHMI GANJI (OLD NAME) TO NEW NAME GANJI LAKSHMI VENKATESHWARAMMA, VIDE AFFIDAVIT DATE 28.06.2023 B.BHASKAR, M.A., B.L., KADAPA.

In The Court Of The J.C.J Tadipatri O.S no; 9/23

Between
V.Sreenath Chowdhary......... Plaintiff
and
Kamani Adilakshmi and others .... Defendants

To
కామని సాయితేజ (D3) w/o కానాలహరినాథ్‌రెడ్డి,పదాల గ్రామం, రాజుపాళెం మండలం,వైఎస్ఆర్ కడప జిల్లా
పై అర్జీదారుడు మీపైన పైకోర్టులో ప్రాంసరీనోటు బాకీనిమిత్తం రాబట్టుటకు మీపైన దావా దాఖలు చేసుకొని ఉన్నాడు. మీహాజరు నిమిత్తం 11-7-23 వతేదీన 10.30 గంటలకు పై కోర్టు నందు హాజరై మీ అభ్యంతరములు తెలుపకొనవలయును.లేని ఎడల మీ పరోక్ష తీర్మాణం ఇవ్వబడును.

ఇట్లు
వాదిపరం వకీలు
పరిమి కొండయ్య
9948238872

In The Court Of The J.C.J Tadipatri O.S no; 9/2023 In I.A 31/2023

Between
V.Sreenath Chowdhary ....Petitioner
and
Kamani Adilakshmi and others
To
కామని సాయితేజ (R3)
w/o కానాల హరినాథ్ రెడ్డి .....respondant
పదాల గ్రామం, రాజుపాళెం మండలం,
వైఎస్ఆర్ కడప జిల్లా

పై అర్జీదారుడు పై కోర్టులో తన ప్రాంసరీ నోటు బాకీ రాబట్టు కొను నిమిత్తం క్రింద షెడ్యూల్ దాఖలా ఆస్తిని in Sy.No 4-95 With Measuring North to South 52,1/2 feats and East to West;22,1/2 feat Situated in Harivaram(v),Uyyalawada(M),Kurnool D.t. జప్తు చేసుకొని ఉండినాడు. ఇందుకుగాను మీ హాజరు నిమిత్తం 11-7-23వ తేదీన ఖుద్దున గాని వకీలు ద్వారా గాని హాజరుఅయి మీ అభ్యంతరములు తెలుపుకొనవలెయును లేని ఎడల మీ పరోక్ష తీర్మానం ఇవ్వబడును.

Schedule

The House is situated in R.D of Nandyal S.R.D of Koilakuntla Forming part of Harivaram(v), Uyyalawada(m), Kurnool D.t House bearing No; 4-95

Boudaries

East- House belongs to K.Ratnam Reddy
South - House belongs to N.Mallamma
North ;Palseg, West ; Y.Balanjaneyula Reddy
Measurment; North to South ; 52,1/2 feats
East to West ; 22,1/2 feats

P.Kondaiah
Advocate The Petitioner Plaintiff
cell; 99482 38872

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

జగనన్న సురక్ష పేద ప్రజలకు వరం:చింతల

విశాలాంధ్ర-పీలేరు: జగనన్న సురక్ష పేద ప్రజలకు వరమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు రాష్ట్రవ్యాప్తంగా శనివారం నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడంతో పీలేరులో స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వివిధ శాఖల సచివాలయాలఅధికారులతో లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు నిర్వహించే కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల ద్వారా 11 రకాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేయాల్సి ఉంటుందని అన్నారు వాటికోసం ఇప్పటికే వాలంటీర్ల ద్వారా దరఖాస్తులు తీసుకొని వారికి టోకెన్లు కేటాయించి ఆన్లైన్లో రిజిస్టర్ చేసి నమోదు చేయాలని అన్నారు అయితే జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 65% అయితే ఒక పీలేర్లోనే 81% అవడం సంతోషదాయకమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తన సంతోషాన్ని వెలిబుచ్చారు సీఎం జగన్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హత ఉండి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు పొందలేక దూరమైన వారి కోసం ఈ కార్యక్రమాన్ని సంకల్పించారని ఆయన అన్నారు అలాగే పార్టీ నేతలు క్రియసీలకంగా ఉండాలని వైసీపీ అనుబంధ విభాగల ఇన్చార్జిలు కూడా ఇందులో బాగా పంచుకోవాలని ఆయన ఉద్ఘాటించారు ఈ కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ హ్యాపీ బాషా మహిత ఆనంద్ ఎన్ వి చలపతి మాజీ సర్పంచ్ హ్యూమయన్ వార్డు సభ్యులు సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

పేదల మేలుకోసమే జగనన్న సురక్ష కార్యక్రమం :కొరముట్ల

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పేద బడుగు బలహీన వర్గాల మేలుకోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం బొజ్జావారిపల్లి గ్రామ సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల జూన్ 23న ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 11 రకాల సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. స్థానిక ప్రజలకు ఎమ్మెల్యేతో పాటు అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, కులం, ఆదాయం, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్స్ లబ్ధిదారులకు అందజేశారు. ట్రాన్స్ కో ఎడిఇ భాస్కర్ రావు, ఎఇఇ యోగానంద్ ,ఎంపిడిఓ జాషువా, ఇఓపిఆర్డి సిహెచ్ నాగార్జునరావు, ఎఓ కామేశ్వరరావు ,ఆర్డబ్ల్యూఎస్ ఏఇ కెవి రమేష్, సర్పంచ్ మావళ్ల సుబ్బయ్య, ఉప సర్పంచ్ దాడిశెట్టి సిద్దూ, ఇర్ఫాన్ నవాబ్, మాజీ మావిళ్ల సుబ్రమణ్యం, కోడూరు ఉప సర్పంచ్ తోట శివసాయి, అనంతరాజుపేట-1 లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తాసిల్దారు బి.రామమోహన్, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిటిసి లు బండారు మల్లికార్జున, పందేటి జనార్ధన్ రాజు,ఆర్ఐ రాజశేఖర్,విఆర్ఓ తులసి తదితరులు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, కులం, ఆదాయం, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికేట్స్ 756 మంది లబ్ధిదారులకు అందజేశారు.

రెడ్డయ్య నాయుడు పార్థివ దేహానికి నివాళులర్పించిన చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర - సుండుపల్లె : సుండుపల్లె మండలం, గుండ్లపల్లె కస్బాలో టిడిపి నాయకులు రెడ్డయ్య నాయుడు ఆకస్మికంగా మృతి చెందారు. శనివారం ప్రముఖ విద్యావేత్త, రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గురుస్వామి నాయుడు, మోహన్‌బాబు నాయుడు, రాజగోపాల్ నాయుడు, ప్రతాపరెడ్డి, గ్రామ అధ్యక్షుడు శేఖర్ నాయుడు, మాజీ ఎంపీటీసీ బాలాజీ నాయక్, వెంకటరమణ నాయుడు, మిషన్ రాజు, మాజీ సర్పంచ్ మణికంత, శివరామ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : జగనన్న సురక్ష కార్యక్రమం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం ను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారనీ అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం మండలంలోని అనంతపురం గ్రామ సచివాలయంలో వాలంటీర్లు, గ్రామ ప్రజలు తో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమంపై సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి సర్వే చేసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తూ ఉన్నారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న ప్రభుత్వం క్యాస్ట్, ఇన్కమ్, బర్త్, ఫ్యామిలీ, రేషన్ కార్డులలో పేర్లు నమోదు చేయడంవంటి సర్టిఫికెట్ లను అందిస్తుందన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకట్రమన రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, గడ్డం కల్యాణి ప్రభాఖర రెడ్డి, మాజీ సర్పంచ్ దుర్గయ్య, నియోజకవర్గ టాస్కోర్స్ అధికారిని రాధ, ఏ.పి.ఎం.నిరంజన్,పంచాయితీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి,వి.అర్.వో. పుష్పరాజ్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షిత పథకాలను పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-రామపురం: జగనన్న సురక్ష సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఈవో రమణారెడ్డి. ఆర్డిఓ రంగారెడ్డిలు అన్నారు. మండలంలోని గువ్వల చెరువు కుమ్మరపల్లి గ్రామాలలో శనివారం నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరయ్యారు. గువ్వల చెరువు గ్రామ సచివాలయానికి హాజరయ్యి వారు మాట్లాడుతూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతోనే జగనన్న సురక్ష కార్యక్రమం ను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారనీఅన్నారు.వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి సర్వే చేసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తూ ఉన్నారని అన్నారు. ప్రజలకు అవసరమైన 11 సర్వీసు లు సర్టిఫికెట్ లు వెంటనే ఉచితంగా అందజేస్తారని ప్రజలకు తెలియజేసారు.సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి మండల కార్యాలయాలకు వెళ్లకుండా గ్రామము పరిధిలోనే ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్‌లను ఉచితంగా గ్రామ సచివాలయం లోనే అందిస్తూ ఉండడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జగనన్న ప్రభుత్వం క్యాస్ట్, ఇన్కమ్, బర్త్, ఫ్యామిలీ, రేషన్ కార్డులలో పేర్లు నమోదు చేయడంవంటి సర్టిఫికెట్ లను అందిస్తుందన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రామపురం మండల ప్రత్యేక అధికారిని సుస్మిత. ఎంపీడీవో హైదర్ వల్లి. డిప్యూటీ తాసిల్దార్ కిషోర్.వి వోపిఆర్డి ఉషారాణి, ఆర్ ఐ రవికుమార్. జడ్పిటిసి సభ్యుడు మాసన్న వెంకటరమణ. మండల ఉపాధ్యక్షులు శివశంకర్ రెడ్డి సర్పంచులు రత్నమ్మ భారతి ఎంపీటీసీలు మౌలా. రసూల్ బి కో ఆప్షన్ సభ్యులు జిలాని భాష మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కోటి బస్సు రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు శివయ్య .మురళి. కర్ణ. పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు వెలుగు సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ చెన్నకృష్ణ శనివారం నందలూరు ప్రభుత్వ వైద్యశాల నందు ఆకస్మిక తనిఖీని నిర్వహించారు. వైద్యశాలలోని అన్ని రికార్డులు పరిశీలించి, వైద్యశాలకు వస్తున్న రోగులను వైద్య సిబ్బంది సరైన వైద్యం అందిస్తున్నారా, సమయపాలన పాటిస్తూ వైద్యం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రోగుల నుండి డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలియజేశారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర సిహెచ్‌వో ల ప్రెసిడెంట్, మాజీ సి హెచ్ ఓ పిల్లి పిచ్చయ్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం మండలంలోని శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామిని వారు దర్శించుకోవడం జరిగింది.

జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగం:కలెక్టర్

- సర్వీస్ ఛార్జి లేకుండానే అవసరమైన సర్టిఫికెట్లు జారీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎన్నో రకాల సేవలను ప్రజలు పొందవచ్చని, ఎటువంటి సర్వీస్ ఛార్జి లేకుండానే అవసరమైన సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరిష పి ఎస్ పేర్కొన్నారు.శనివారం రాయచోటి పట్టణంలోని మాసాపేట ఒకటవ వార్డు శ్రీ వెంకటేష్వర స్వామి దేవాలయం నందు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా ఇవ్వడంతో పాటు మరే ఇతర అవసరమైన సర్టిఫికెట్లను కూడా త్వరితగతిన ఇవ్వడం జరుగుతోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలన్నారు. జులై 1వ తేదీ నుంచి సచివాలయాలలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో దాదాపు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని టెక్నికల్ సమస్యలు ఏ ఇతర సమస్యల వల్ల ప్రభుత్వ పథకాలు అందని వారికి కూడా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 100% పథకాలు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి తప్పక మేలు జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష మాట్లాడుతూ.... గతంలో క్యాస్ట్ సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు తదితర పత్రాలు పొందాలంటే ప్రజలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేవారన్నారు. నేడు సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రజల అవసరాలకు సంబంధించిన పనులన్నీ అప్పటికప్పుడే జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, డీఈవో పురుషోత్తం, జగనన్న సురక్ష మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, మాసాపేట వార్డ్ కౌన్సిలర్లు పద్మావతమ్మ, ఈశ్వర్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హర్ దిల్ మే వైఎస్ఆర్: రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్

సీఎం జగన్ పాలనలోనే మైనారిటీల సంక్షేమం

విశాలాంధ్ర -గుర్రంకొండ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలోనే మైనార్టీల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కరీముల్లా సాహెబ్ అన్నారు . శనివారం గుర్రంకొండ మండలంలోని సంగసముద్రం గ్రామంలో ' హర్ దిల్ మే వైయస్సార్ .. హమ్ సబ్ జగన్ కే సాత్ 'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సామాజిక అభివృద్ధికి సీఎం జగన్ పాలనలోనే ప్రత్యేక కృషి జరుగుతోందని , గత తెలుగుదేశం పార్టీ పాలనలో నాలుగేళ్లకు పైగా మైనారిటీలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కూడా లేకుండా పాలన సాగించారన్నారు . సీఎం జగన్మోహన్ రెడ్డి తన మంత్రివర్గంలో మైనారిటీలకు అత్యున్నతమైన ఉపముఖ్యమంత్రి పదవిని, శాసనమండలిలో డిప్యూటీ చైర్ పర్సన్ పదవిని ఇచ్చారని, అలాగే నలుగురిని ఎమ్మెల్యేలు, మరో నలుగురిని ఎమ్మెల్సీలు చేశారని, 13 మంది మైనారిటీలకు రాష్ట్రస్థాయి ఉన్నతమైన కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వడం ద్వారా పరిపాలనలో మైనారిటీలకు సముచిత స్థానం కల్పించారన్నారు. రాజంపేట లోకసభ నియోజకవర్గ పరిధిలో ఎంపీ మిథున్ రెడ్డి మైనారిటీలకు మూడు కీలకమైన కార్పొరేషన్ చైర్మన్ పదవులు , శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ పదవిని కల్పించేందుకు ప్రత్యేక చొరవ చూపారన్నారు. పెద్దిరెడ్డి, చింతల కుటుంబాలు తరతరాలుగా మైనారిటీలకు సేవలు అందిస్తున్నాయని, మైనారిటీలను తమ కుటుంబ సభ్యులతో సమానంగా చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతి కోసం ప్రత్యేక శ్రద్ధతో దోహదపడుతున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలిచి చేయూతనందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగేంద్ర కుమార్, మున్నామాగ్దూమ్ సాహెబ్ , బాబ్జాన్ , సాదిక్ , మురాషా వలి , ఖలీల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు

జగనన్న సురక్ష పథకాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా వీరబల్లి సుండుపల్లి మండల పరిధిలోని శనివారం దిగువరాచపల్లె సచివాలయం,గడికోట సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాద్ రెడ్డి, ఎండివో దుంపల మల్లేశ్వరి రెడ్డి, ఈఓపిర్డి రామచంద్రరెడ్డిలు నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం లబ్ధిదారులకు నేరుగా 13 రకాల సర్టిఫిట్లను అందించడమే జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశమని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాద్ రెడ్డి, ఎంపీడీవో మల్లేశ్వరి రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో జులై 1 నుండి జగనన్న సురక్ష ప్రారంభమైందని, గ్రామస్థాయిలో అక్కడికి ఇప్పుడే సమస్యలు పరిష్కరించే విధంగా ఉపయోగపడుతుందన్నారు. జగనన్న ప్రభుత్వం నాలుగేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సామాన్యులకు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిదారులు 13 రకాల సర్టిఫికెట్స్‌ను పొందవచ్చునని, లబ్ధిదారులు సచివాలయ సిబ్బందికి గాని, వాలంటరీ సిబ్బందికి గాని వివరాలు తెలియజేస్తే లబ్ధిదారులకు కావలసిన సర్టిఫికెట్స్ ను అనతికాలంలోనే పొందవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో దుంపల మల్లీశ్వరి రెడ్డి, ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాద్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్, వైసీపీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సౌమ్యనాథస్వామి సేవలో జిల్లా న్యాయమూర్తి

విశాలాంధ్ర-నందలూరు :: నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయాన్ని శనివారం కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నపూర్ణమ్మ దంపతులు కుటుంబ సమేతంగా సందర్శించారు. నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కే.లతా ఆధ్వర్యంలో ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించడం జరిగింది. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ విశిష్టత గురించి వారికి వివరించడం జరిగింది. అనంతరం ఆలయ మర్యాదలతో న్యాయమూర్తి దంపతులకు శాలువా పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నరసింహులు, న్యాయవాదులు హస్తవరం ఆనందకుమార్, మాజీ ఏజిపి షేక్ మహమ్మద్ ఆలీ, వినయ్, కోర్టు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని గాలివీడు రింగ్ రోడ్డు క్రికెట్ గ్రౌండ్ నందు శనివారం అన్నమయ్య ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్‌లో జరగనున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు,రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని,అందరూ స్నేహభావంతో,ఐకమత్యంతో ఎటువంటి సమస్యలు లేకుండా టోర్నమెంట్ ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం ఏర్పడుతుందని,క్రీడాకారుల మధ్య స్నేహ భావం కూడా పెంపొందుతుందన్నారు. ఈ క్రీడా పోటీలలో విజేతలకు విన్నర్స్ కు రూ.50 వేలు, రన్నర్స్ కు రూ.20 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తారని ఆర్గనైజర్స్ దిలీప్ రాయల్,గణేష్ రెడ్డి,వినీత్ నాయుడు,శ్రీధర్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ,లాయర్ సతీష్ రెడ్డి,మన్నేరు రామాంజ నేయులు, మాజీ కౌన్సిలర్ సహాదేవా, బడిశెట్టి రవి, చెన్నకృష్ణ నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ శివా,జనార్దన్, రామాంజులు నాయుడు,షబ్బీర్, ఎర్ర శివ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మండలానికి రెండు జూనియర్ కళాశాల

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:జగన్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగన్ పాలనలో ప్రతి ప్రభుత్వ పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. డిజిటల్ బోర్డ్స్, స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు, 8వతరగతి నుంచి విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలను, ప్రతి ఉన్నత పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ప్రభుత్వం నూతన నిర్ణయంతో మండలానికి రెండు జూనియర్ కళాశాలలను ఇవ్వడం జగన్ ప్రభుత్వానికే సాధ్యపడిందన్నారు. రాయచోటి నియోజక వర్గంలో 5 మోడల్ స్కూల్స్, 6 కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయన్నారు. రాయచోటి పట్టణంలో బాలికల జూనియర్, డిగ్రీ కళాశాలలు విజయపథంలో నడుస్తున్నాయన్నారు. పద్నాలుగేళ్ల చంద్రబాబు పాలనలో రాయచోటికి ఒక జూనియర్ కళాశాల గానీ, విద్యాపరంగా ఏమి అభివృద్ధిచేయక పోవడం దురదృష్ట కరమన్నారు. రాయచోటి మండలంలోని గరుగుపల్లె, సంబేపల్లె మండలంలోని గుట్టికుంట్ల, రామాపురం మండలంలోని గువ్వల చెరువు ఉర్దూ, రాయచోటి పట్టణంలోని అలీమా బాద్ వీధి ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్ గ్రేడ్ చేయించడం జరిగిందన్నారు. రామాపురం మండలం నీలకంటరావుపేట లో ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. వైద్య రంగంలో ప్రతి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ లు, పి హెచ్ సి ల అభివృద్ధి జరిగిందని, పట్టణంలో వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణాల పనులను, తదితర అభివృద్ధి పనులన్నింటినీ ప్రజలందరూ గమనించాలని ఆయన కోరారు.

పీలేరులో చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్

విశాలాంధ్ర-పీలేరు: చిరుధాన్యాల సాగు, సాగు చేసిన రైతులకు అధిక ఆదాయం, వాటిలో విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు పీలేరులో రూ.5 కోట్ల వ్యయంతో చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రాష్ట్ర అధికారి శ్రీనివాస్ తెలిపారు. పీలేరులోని ఆయిల్ సీడ్స్ ప్రాంగణంలో ఇది వరకే ప్రాసెసింగ్ యూనిట్ కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారి దక్షిణామూర్తి, ఏపీ అర్బన్ డెవలప్మెంట్ శాఖ అధికారి సతీష్ లతో కలిసి శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023ను భారత ప్రభుత్వం అంతర్జాతీయ చిరుధాన్యాల ఏడాదిగా ప్రకటించి చిరుధాన్యాల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. అనంతరం వారికి డీహెచ్వో రవిచంద్ర ప్రభుత్వం కేటాయించిన స్థల రికార్డులతోపాటు పీలేరు ప్రాంతంలో చిరుధాన్యాల సాగు వివరాలు వారికి అందజేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బోడేషావలి అధికారులతో మాట్లాడతూ గత మూడేళ్లుగా పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె ప్రాంతాల్లో చిరుధాన్యాల సాగు గణనీయంగా పెరిగిందని, వీలైనంత త్వరగాయూనిట్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గూడరేవుపల్లె వీఆర్వో రెడ్డిరాణి అధికారులకుస్థల మ్యాపులు, రికార్డులు, స్థల హద్దులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ సుకుమార్ రెడ్డి, వీఆర్ఎలు, వీపిఏలు పాల్గొన్నారు.

మిట్స్‌లో జాతీయ వైద్యుల దినోత్సవం

విశాలాంధ్ర- మదనపల్లి: అంగళ్ళు సమీపం లోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో వైద్యులుగా పనిచేస్తున్న డాక్టర్ చెన్నయ్ ప్రసాద్‌ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మరియు సిబంది ఆయనను సన్మానించారు. కళాశాల నందు ఆయన చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో ప్రతీ ఏడాది జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తామని, ఇది వైద్యులు, వారి సేవలకు గుర్తింపుగా ఈ దినోత్సవంను జరుపుకుంటామని ఆయన అన్నారు. మిట్స్ కళాశాల నందు సుమారు 7000 మంది సిబంది మరియు విద్యార్థులు ఉన్నారని, ప్రతి రోజు తమ కళాశాలలోని చికిత్సా కేంద్ర మును సందర్శించి చికిత్స పొందుతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కమల్ బాషా, పిడి దామోదరన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని చాటుదాం

టిడిపి నేత చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలంలో టీడీపీ నేత చర్తి జగన్‌రాజు పర్యటించారు. సుండుపల్లెలోని గాజులపల్లి క్రీడా మైదానంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం టాస్ వేసి క్రీడాకారులతో కొద్దిసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈసందర్భంగా ప్రముఖ విద్యావేత్త, రాజంపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు మాట్లాడుతూ క్రీడల ద్వారా సానుకూల దృక్పథం ఏర్పడుతుందని, గెలుపోటములు స్వీకరించే గుణం అలవాటు అవుతుందన్నారు. యువత క్రీడల్లో సత్తా చాటాలని ఈ సందర్భంగా జగన్ రాజుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మోహన్‌బాబు నాయుడు, చంద్రశేఖర్ రాజు, శివరామ్ నాయుడు, షేక్ మహబూబ్బాషా, రియాజ్, టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు హరికృష్ణ నాయుడు, శివ, క్రికెట్ ఆర్గనైజర్లు వినోద్, రాజేష్ ,నరసింహ, అఖిల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష సర్టిఫికెట్ల పంపిణీ

విశాలాంధ్ర- గుర్రంకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రతి ఇంట జగనన్న సురక్ష పథకంలో భాగంగా శనివారం అల్లేపల్లి మరిమకులపల్లి రామాపురం గ్రామాలలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల సర్టిఫికెట్లు మండల మండల స్పెషల్ అధికారి జయరాజ్ ఆధ్వర్యంలో పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నక్కా చంద్రశేఖర్ మర్రిమాకులపల్లి సర్పంచ్ మస్తాన్ రెడ్డి మాజీ సర్పంచ్ జగన్నా మండల ప్రత్యేక ఆహ్వానితులు ఎల్వి రమణ తహసిల్దార్ ఖాజాబీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి చంద్రకళ అధికారులు పాల్గొన్నారు

అర్హులకు అండగా జగనన్న సురక్ష

విశాలాంధ్ర- గాలివీడు:ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా జగనన్న సురక్ష అండగా నిలుస్తున్నదని వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మండలంలోని గోరాన్ చెరువు గ్రామ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత వుండి కూడా సంక్షేమ ఫలాలు అందని వారు ఎవరైనా ఉంటే అలాంటివారు జగనన్న సురక్ష ద్వారా లబ్ది పొందవచ్చన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరికీ చేరువయ్యేలా రూపకల్పన చేశారని కితాబిచ్చారు. ప్రతీ ఒక్క పౌరుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం అధ్యక్షులు కసిరెడ్డి శివారెడ్డి,సర్పంచ్ దీప్తి,వైకాపా నాయకులు బ్రహ్మానంద రెడ్డి,వెంకటాద్రి,సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తలుపుల వైద్యులకు సన్మానం

విశాలాంధ్ర-పీలేరు: ఆసుపత్రికి వచ్చే రోగిని అతిధిగా భావించి వారిలో నిశ్శబ్దంగా దాగివున్న ఆరోగ్య సమస్యల్ని రూపుమాపే ఆరోగ్య ప్రదాతలైన డాక్టర్ రమేష్ రెడ్డి,డాక్టర్.చంద్రశేఖర్ కి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అభివందనలు తెలిపారు. శనివారం జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా పిహెచ్‌సి తలుపుల వైద్యాధికారులు డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ ని సిబ్బంది దుశ్శాలువ,పూలమాలతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ, ఫార్మసిస్టు, స్టాఫ్ నర్స్ లక్ష్మి, శిరీష ,అనిత ,ల్యాబ్ టెక్నీషియన్ కుమార్, అందరు ఏఎన్ఎం లు, సిహెచ్ఓ/యం.యల్.హెచ్.పి. లు,పాల్గొన్నారు.

గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర-గాలివీడు: గ్రంథాలయం సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ అధికారి అమీరుద్దీన్ పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని మనము-మన గ్రంథాలయం కార్యక్ర మంలో భాగంగా స్థానిక గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు.గ్రంథాలయంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు.గ్రంథాలయంలో అవసరం మేర అన్ని పుస్తకాలు అందుబాటులో వున్నాయని పాఠకులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గాలివీడు-2 సచివాలయం వద్ద వున్న ఖాళీగా వున్న ప్రభుత్వ భూమి గ్రంథాలయం నిర్మాణానికి అనుకూలంగా వున్నందున రెజుల్యూషన్ పాస్ చేయించవలసిందిగా లైబ్రేరియన్ రామచంద్ర నాయక్ ను ఆదేశించారు. అంతేగాక గ్రంథాలయ అభివృద్ధికి సెస్ బకాయిలను ఇప్పించుకునే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

గ్రామీణ ప్రజలకు జగనన్న సురక్ష

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల పరిధిలోని శనివారం ఈడిగపల్లి సచివాలయం, బాగంపల్లి సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం లబ్ధిదారులకు నేరుగా 13 రకాల సర్టిఫిట్లను అందించడమే జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. అనంతరం ఎంపీపీ రాజమ్మ వైసిపి నాయకులు రామస్వామి రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో జులై1 నుండి జగనన్న సురక్ష ప్రారంభమైందని గ్రామ స్థాయిలో అక్కడికి ఇప్పుడే సమస్యలు పరిష్కరించే విధంగా ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, ఎంపీపీ రాజమ్మ, డిప్యూటీ తాసిల్దార్ సురేందర్ రెడ్డి, వైసీపీ నాయకులు రామస్వామి రెడ్డి, రెహమాన్‌ఖాన్, బాబురెడ్డి, వీఆర్వోలు సంజీవయ్య, పంచాయతీ కార్యదర్శులు సురేష్ బాబు పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యంలో శిక్షణ

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లాలోని సమాజ ఆరోగ్య అధికారులు (సి.హెచ్.ఓ , ఎమ్.ఎల్.హెచ్.పి)కు వృత్తి నైపుణ్యాల పై ఒక్కో బ్యాచ్ కు ఆరు రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఒక్కో బ్యాచ్ లో 40 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అన్నమయ్య జిల్లా లో మొత్తం 354 మంది రెండు నెలల పాటు మొత్తం 9 బ్యాచ్ లకు మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ కార్యక్రమంను మదనపల్లె జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మఅంజలి, అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ లోకవర్ధన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి నైపుణ్యాలను కాలిన గాయాలు,రోడ్డు ప్రమాద బాధితులకు చికిత్స, ఎమర్జెన్సీ మెడికల్ కేర్,గాయాలకు కట్లు కట్టడం ,కుట్లు వేయడం,ఇంజెక్షన్ లు వేయడం,ఐ. వి.ఫ్లూయిడ్స్ ఎక్కించడం, ప్రాథమిక చికిత్స, పాము కాటు,కుక్క కాటు లకు చికిత్స, ఇతర నర్సింగ్ సేవలలో తర్ఫీదు ఇస్తారు.సి.హెచ్.ఓ ఇంతకు మునుపే బి.ఎస్.సి నర్సింగ్ లో చేసిన సమయంలో శిక్షణ పొంది ఉన్నారు.మళ్ళీ ఇప్పుడు మరింత లోతైన అవగాహన కల్పించడం తో పాటు క్లినికల్ మనేజ్మెంట్ లో సామర్థ్యం పెంపొందించి అభివృద్ధి చేయడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యం.ఎమర్జెన్సీ మెడికల్ కేర్ లో భాగంగా సి.పి.ఆర్ నిర్వహణ ,పాము కాటుకు గురైన వారికి ప్రాణాపాయం నుండి కాపాడటంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు శిక్షణ ఇస్తామన్నారు. ఇందు కోసం విజయవాడలో శిక్షణ పొందిన వైద్యులు సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డి.పి.ఎమ్.ఓ)డాక్టర్ లోకవర్ధన్, అన్నమయ్య జిల్లా ఎన్.సి.డి నోడల్ అధికారి డాక్టర్ శేషగిరి బాబులు ఈరోజు తో ముగిసిన ఐదవ బ్యాచ్ సి.హెచ్.ఓ లకు శిక్షణ ఇచ్చారు.

మేము పార్టీ మారేది లేదు

- రేగళ్ళు గ్రామ టీడీపీ నాయకులు వెల్లడి

విశాలాంధ్ర-పీలేరు: మేము తెలుగుదేశంలోనే ఉంటామని పార్టీ మారలేదని పీలేరు మండలం రేగళ్ళు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు తెలిపారు. వారు ఈ సందర్భంగా మాటలాడుతూ పీలేరు మండలం రేగళ్ళు గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకులు దేవేందర్ రెడ్డి, నక్కా రమణ, షేక్ సర్దార్ రేగళ్ళు లోని తెలుగుదేశంపార్టీ కి సంబంధించిన వాళ్ళను మీకు ఇంటి బిల్లులు తీసిస్తామని తెలిపి పీలేరుకు రావాలని కోరారని తెలిపారు. తరువాత ఎమ్మెల్యే మేళ్లచెరువు పంచాయతీ లో ఉన్నారని చెప్పి అక్కడికి వెళ్లి బిల్లు గురించి మాట్లాడదామని మేళ్లచెరువుకు పిలుచుకొని వెళ్లారని తెలిపారు. అక్కడకి వెళ్లిన తరువాత వైస్సార్సీపీ వాళ్ళను పక్కకు రావలసినదిగా పిలిచి. తెలుగుదేశంపార్టీ వాళ్ళతో మాత్రం ఫోటో తీసుకొన్నారని వా పోయారు.తరువాత వాళ్ళు ఆ ఫొటోలను సోషల్ మీడియా, పత్రికలలో పోస్ట్ చేసి మేము వైసీపీ లో చేరినట్లు ప్రచారం చేసి మా అందర్నీ అబాసుపాలు చేస్తున్నారని వారి మాటలతోనే తెలిపారు. మేము పార్టీ మారలేదని టీడీపీలోనే ఉన్నామని వారు స్పష్టం చేశారు.

కొత్తపల్లి అయ్యప్ప నాయుని చెరువుకు చేపల వేటగాళ్లు గండి

విశాలాంధ్ర-పీలేరు: కొత్తపల్లి అయ్యప్ప నాయుని చెరువుకు చేపల వేటగాళ్లు గండి పెట్టారు.పీలేరు అయ్యప్ప నాయన చెరువుకు పోయే కాలువకు గండి కొట్టిన చేపల వేటగాళు ,,కొత్తపల్లి చెరువు ఫిల్టర్ వాటర్ కింద చెక్ డాంసమీపంలో పెట్టడం శోచనీయం. పీలేరు పట్టణంలోని కొత్తపల్లె అయ్యప్ప నాయిని చెరువు వద్ద కొందరు స్వార్థపరులు చేపల వేటగాళ్లు సమ్మర్ స్టోరేజ్ సమీపంలో చాపల కోసం గండి పెట్టారు అయ్యప్ప నాయిని చెరువులో ఉన్న పుష్కలంగా ఉన్న నీరు ఆ గండితో వృధా పోవడమే కాకుండా అక్కడి నుండి చేపలు కూడా బయటికి రావడంతో చేపల వేటగాళ్ల పని చాలా సులభతరం అయినట్లు అక్కడి ప్రాంతవాసులు తెలపడం గమనర్హం గత ప్రభుత్వాల హయాలలో పీలేరు పట్టణ దాహర్తితో పాటు రైతులకు సాగునీరు పంపిణీ చేయుటకు సమ్మర్ స్టోరేజ్ తో పాటు అయ్యప్ప నాయిని చెరువు వద్ద వర్షపు నీరు కాలువల నీరు వృధా పోకుండా నిల్వ ఉంచేందుకు చుట్టూ అతి పెద్దదిగా ఆనకట్ట నిర్వహించారు వైసీపీ ప్రభుత్వంలో ఎంపి మిథున్ రెడ్డి అయ్యప్ప నాయిని చెరువు వద్ద పుష్కలంగా వచ్చిన నీరును ప్రత్యేక పూజలు చేసి నీటిని నిల్వ చేయడం జరిగింది ఇక్కడ అధికారులు కూడా బోటును కూడా ఏర్పాటు చేశారు ప్రతిరోజు సాయంత్రం పూట పాదచారులతోపాటు వాకింగ్ దారులు కూడా ఈ అయ్యప్ప నాయుడు చెరువు వద్ద చల్లటి చక్కటి వాతావరణంతో అక్కడ ఉంటూ సేద తీర్చుకునేవారు అంతేకాకుండా గత ప్రభుత్వాల వల్ల పీలేరు పట్టణ దాహర్తిని ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేసి సమ్మర్ స్టోరేజ్ ద్వారా నీటిని కూడా పంపిణీ చేసేవారు అయితే ఈ నేపథ్యంలో కొందరు చేపల వేటగాళ్లు అయ్యప్ప నాయిని చెరువు ఆనకట్ట కింద గండి వేయడంతో చెరువులో ఉండే నీరు తో వృధా పోవడమే కాకుండా అక్కడి నుండి చేపలు కూడా బయటికి వస్తున్నాయి దీంతో చేపల వేటగాళ్లకు సొమ్ము చేసుకోవడానికి సులభతరమైనది నైరుతి పవనాలు ఈ ఏడాది అనుకూలంగా ఉండడంతో దేశవ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి ముందస్తు చర్య ప్రకారం ఎటువంటి విపత్తు లేకుండా వర్షాలు ఎక్కువగా పడితే పడిన గండి మరింత ఎక్కువయ్యి పట్టణంలోని నీరు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది అధికారులు స్పందించి గండిని పూడ్చితే కేవలం 5000 రూపాయల లోపల ఖర్చు వస్తుంది అదే అధికారులు చూడా చూసినట్లు వదిలి వేస్తే దాదాపు గండిని పూడ్చడానికి లక్షల్లో ఖర్చవుతుంది ప్రభుత్వం అధికారులు స్పందించి అయ్యప్ప నాయిని చెరువు వద్ద గండి ఉన్న నీటిని పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రాంత వాసులు కోరుతున్నారు.

మాలలను సాంఘిక బహిష్కరణ చేసిన పెత్తందారులపై చర్యలు తీసుకోవాలి

మాలమహానాడు డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు : తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం తిరుమలాయపాలెంలో మాలలపై ఆధిపత్య పెత్తందారులు చేస్తున్న అరాచకాలపై సమగ్ర విచారణ జరపాలని మాలమహానాడు డిమాండ్. అన్నమయ్య జిల్లా పీలేరు లోని ఎర్రగుంటపల్లిలో పీలేరు మాలమహానాడు మండల ప్రచార కార్యదర్శి దప్పేపల్లి అనంద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ గత నెల జూన్ 11వ తేదీన తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం తిరుమలాయపాలెం ఘటనలపై రాష్ట్ర డి.జి.పి.జోక్యం చేసుకుని మాలలపై దాడికి పాల్పడిన పెత్తందారులపై, వారికి కొమ్ము కాస్తున్న పోలీసులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు మరియు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తొలగించిన ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేసేందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు తూర్పు గోదావరి జిల్లా తిరుమలాయపాలెంలో ప్రభుత్వ స్థలంలో దళిత యువత అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని తట్టుకోలేకపోయిన ఆధిపత్య పెత్తందారులు విగ్రహాన్ని తొలగించడమే కాకుండా మాలలపై దాడులకు తెగబడ్డారు వారికి తిండి, నీరు, మందులు, కనీస అవసరాలు ఏవీ అందకుండా సాంఘిక బహిష్కరణ చేశారు. చివరికి వారికి వస్తువులు ఏమైనా అమ్మితే జరిమానా విధిస్తామని దుకాణాలకు ఆదేశాలు జారీ చేశారు చట్టప్రకారం శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు మాల యువకులపై దాడి చేయడం గర్హనీయం పోలీసుల అండతో పెత్తందారులు అడ్డుఅదుపూ లేకుండా మాలలను వేధిస్తున్నా రని ఆవేదన వ్యక్తంచేశారు రాజ్యాంగ నిర్మాత డా? బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కూడా సహించలేని స్థితిలో ఉండడమంటే రాష్ట్రంలో కులవివక్ష తీవ్రత అర్థమవుతుందని డి.జి.పి.జోక్యం చేసుకొని మాలలపై దాడులకు పాల్పడిన వారిపై సాంఘిక బహిష్కరణ విధించి వేధిస్తున్న ఆధిపత్య పెత్తందారులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాలలకు అండగా చట్టాలు ఉన్నాయనే భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు సీనియర్ నాయకులు కె. గట్టప్ప, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుభాష్, జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం లోకనాథం,ఉపాధ్యక్షులు గుండ్లురూ రవీంద్ర బాబు, నాయకులు చీకటిపల్లి మల్లికార్జున,దప్పేపల్లి సురేంద్ర, పాటూరి ప్రసాద్,మూడే రమేష్ నాయక్,గుండ్లూరు నాగేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

గ్యారంపల్లి ఏపీఆర్జేసీ గురుకుల పాఠశాల, కళాశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గంలోని కె.వి పల్లి మండలం గ్యారంపల్లి నందుగల ఏపీఆర్జేసీ కాలేజీ మరియు పాఠశాలను ఆకస్మికంగా కేవీ పల్లి మండల వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల పనితీరు పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు దృష్టికి తీసుకెళ్లారు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఎంతో కాలంగా పాఠశాల పై పెచ్చులు ఊడి పడుతుండడంతో ఎంతో ఇబ్బందికరంగా ఉందని పాఠశాల భవనంలో వర్షం పడిన వే ళ తరగతిలో నిర్వహించడానికి చాలా కష్టంగా ఉంటుంది, తరగతి గదులు మొత్తం వర్షంతో నిండిపోతాదని పిల్లల డార్మెంటరీ ఆవరణంలో తైలం చెట్లు బిల్డింగ్ పై వరకు వచ్చాయని గాలి ,వాన వచ్చినప్పుడు ఆ చెట్లు విరిగి ఎటువంటి ప్రమాదం జరుగుతుందో ఈ సమస్యలన్నింటికీ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పాఠశాల ప్రిన్సిపాల్ కోరారు. ఎంపీపీ ఈశ్వరమ్మ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత , హాస్టల్ ఆవరణంలో దోమలు, ఈగల రాకుండా బ్లీచింగ్ చల్లాలని ప్రిన్సిపాల్ కి తగిన సూచనలు ఇచ్చారు. పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని, పాఠశాల నేమ్ బోర్డు లో ఉన్న అక్షర తప్పును సరిచేయాలని తెలిపారు.జడ్పిటిసి గజల శృతి రెడ్డి మాట్లాడుతూ ఈ స్కూల్లో చదివిన విద్యార్థులు మంచి మంచి ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారు. ఏపీఆర్ రెసిడెన్షియల్ పాఠశాల ,కళాశాల బాగా గుర్తింపు పొందినదని పాఠశాల భవనం నిర్మించి చాలా కాలం అయినందున ఈ భవనం స్థితిగతులను పై అధికారులకు తెలియజేసి ఈ సమస్యలను ఎమ్మెల్యే ,ఎంపీ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకొనే చూస్తానని పేర్కొన్నారు. పాఠశాలలో వంటగది , ఆహార పదార్థాలను తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.వి పల్లి మండల జడ్పిటిసి గజ్జల శృతి శీన్ రెడ్డి,ఎంపీపీ ఈశ్వరమ్మ, పీలేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎల్లయ్య, కేవీ పల్లి మండల సచివాలయాల కన్వీనర్ సతీష్ కుమార్ రెడ్డి ,మల్లికార్జున ,దండు వెంకటరమణారెడ్డి, ఏబీఎన్ చంద్రకళ ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల కు ప్లేట్లు, గ్లాసు లు పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు: కె. వి. పల్లి మండలం లోని అరుంధతి సేవా సమితి ఆధ్వర్యంలో బాటవారి మాదిగ పల్లె, కె. వి. పల్లి మాదిగ పల్లె, బైనేని మాదిగ పల్లెల్లో విద్యార్థుల కు ప్లేట్లు, గ్లాసు లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వెలుగు ఏపీఎం. వై.రమేష్, విఆర్ఏ. శివప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూఅరుంధతి సేవా సమితి ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం శుభపరిణామం అని సమాజంలో ని ప్రతీ ఒక్కరూ పే బ్యాక్ టూ సొసైటీ నినాదం తో సమాజ సేవ చేయాలని అటువంటి ఆలోచనా ధోరణితో ముందుకు వెళుతున్న అరుంధతి సేవా సమితి సభ్యులను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో యంఎస్ పి నాయకులు ముల్లంగి గురవయ్య మాదిగ,యంఈయఫ్ కె. వి. పల్లి మండల నాయకులు మల్లారపు అంజనేయులు మాదిగ, ,అరుంధతి సేవా సమితి సభ్యులు ముల్లంగి విజయభాస్కర్ మాదిగ, దొడ్డి శ్రీరాములు మాదిగ,అమృతపూరి వీరాంజనేయులు మాదిగ,అమృతపూరి రామంజులు మాదిగ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఎస్సీ వర్గీకరణ కోసం అధికారులు ప్రజాప్రతినిధులు తమ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మార్పీఎస్ తంబేపల్లి మండల కన్వీనర్ సివి రమణ తెలిపారు. శనివారం సంబేపల్లిలో మండల అధ్యక్షురాలు ఆవుల నాగ శ్రీలక్ష్మి, తహసిల్దార్ మహేశ్వరి బాయ్, ఎంపీడీవో నరసింహులను కలిసి ఎస్సీ వర్గీకరణ కొరకు అన్ని విధాల తమకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ల వర్గీకరణకు సహకరించాలన్నారు. గతంలో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ సహకరించి మాదిగల అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు ఎంపీటీసీలు అధికారులు వర్గీకరణకు సహకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, నరేష్, ద్వారక ,రామరాజు, పెద్దన్న, ప్రవీణ్ ,శ్రీకాంత్, విజయ్ ,సుధాకర్, భరత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలంటే ముఖ్యమంత్రికి ఎందుకంత ద్వేషం?

- అన్వర్ బాషా అరెస్ట్ పై ముఖ్యమంత్రి నోరువిప్పాల్సిందే
- బాషా అక్రమ అరెస్ట్ పై మానవహక్కుల సంఘానికి, మైనారిటీ కమిషన్ కు ఫిర్యాదుచేస్తాం
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ముస్లింలంటే ముఖ్యమంత్రికి ద్వేషమని అన్వర్ భాష అరెస్టుపై ముఖ్యమంత్రి నోరు విప్పకపోవడం బట్టి చూస్తే ఆయనకు ముస్లింలపై ఎంత ప్రేమ ఉన్నదన్న విషయం స్పష్టంగా అర్థం అవుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. శనివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ్న అబ్దుల్ సలాం, అలీషా, అన్వర్ బాషా లాంటి వాళ్లేకాదు, జగన్ ప్రభుత్వంలో 50ముస్లిం కుటుంబాలపై దాడి జరిగిందని, పది మందిని అన్యాయంగా చంపేశారని, ముస్లింలపై దాడిచేసిచంపుతున్నా ముఖ్యమంత్రి, ప్రభుత్వం స్పందించడంలేదు అని అన్నారు. అన్వర్ బాషా అరెస్ట్ పై మానవహక్కుల కమిషన్ కు, మైనారిటీ కమిషన్ కు ఫిర్యాదుచేస్తాం అని చెప్పారు. ముస్లింల స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు హరించి, వారిని వేధిస్తున్న జగన్ ఇంతకింత మూల్యం తప్పకుండా చెల్లించుకుంటా రని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లింలంతా ఒక్కతాటిపై నిలిచి, జగన్మోహన్ రెడ్డికి బుద్ధిచెప్పి, చంద్రబాబుకి పట్టంకట్ట పోతున్నారని తెలిపారు. పల్నాడు జిల్లా మాచర్లలో టీడీపీమైనారిటీ నాయకుడైన సయ్యద్ అన్వర్ బాషాను బక్రీద్ పండుగకి ముందురోజు అక్రమంగా అరెస్ట్ చేయడం, పోలీసులే దొంగల్లాగా విద్యు త్ లేకుండా చేసి, బాషాను అదుపులోకి తీసుకోవడం ఎంత వరకు సరైందని, అన్వర్ బాషా అరెస్ట్ పై ముఖ్యమంత్రి నోరువిప్పాల్సిందేనని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష డిమాండ్ చేశారు. టీడీపీ కార్యక్రమాలవిజయవంతంలో బాషా కీలకంగా వ్యవహరిస్తున్నాడన్న అక్కసు తోనే ఎమ్మెల్యే పిన్నెల్లి అతన్ని అరెస్ట్ చేయించారన్నారు. మాచర్ల వైసీపీఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి స్థానిక పోలీసులు తొత్తులుగా మారి గులాంగిరీ చేస్తున్నారు. చట్టప్రకారం వ్యవహరించాల్సినవారు జగన్మోహన్ రెడ్డి చుట్టా లుగా మారి దళితులు, బీసీలు, మైనారిటీలపై అక్రమకేసులుపెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ముస్లింమైనారిటీ లకు రక్షణలేకుండా పోయింది. మైనారిటీ ల ఓట్లతో అధికారం చేపట్టిన జగన్, ముఖ్యమంత్రి అయినదగ్గరనుంచీ వారిపై కక్షసాధిం పులకు పాల్పడుతూ, దాడులతో వారిని వేధిస్తున్నాడు. గతంలో వైసీపీ నాయకుల దమనకాండకు నంద్యాలలో నలుగురు సభ్యుల మైనారిటీ కుటుంబం రైలుకిందపడి చనిపోయింది. దాచేపల్లిలో చేయనినేరానికి అలీషా అనేయువకుడిని ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి చితకబాదడంతో సదరుయువకుడు అవమానభారంతో ఆత్మహత్య చేసుకున్నాడు. రాజమహేంద్రవరంలో ఒకమైనారిటీ కుటుంబం మొత్తం జగన్ ప్రభుత్వ దుర్మార్గానికి బలైపోయింది. నరసరావుపేట పట్టణంలోస్థానిక పెద్దాయన ముస్లిం సమాజం ఆస్తుల్ని కాపాడేప్రయత్నంలో, స్థానికఎమ్మెల్యే దుర్మార్గానికి బలైపోయాడు.అన్వర్ బాషా అరెస్ట్ వ్యవహారంపై ముఖ్యమంత్రి ముస్లింలకు సమాధానంచెప్పాలి. లేకుంటే ఈ అంశంపై మానవహక్కులసంఘానికి, మైనారిటీ కమిషన్ కుఫిర్యాదు చేస్తాం అని చెప్పారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి వతన్ నిసార్, మైనార్టీ నాయకుడు న్యూ ఆంధ్ర ముబారక్, వీరభద్ర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ లక్ష్మి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలలో ఇళ్లు పూర్తి చేసి పేదలకు అందించాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్న కాలనీలలో ఇల్లు పూర్తి చేసి పేదలకు అందించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా కౌన్సిల్ సమావేశం శనివారం జిల్లా అధ్యక్షుడు పందుగోళ్ళ మణి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆవుల శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాల కింద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న కాలనీల పేరుతో చేపట్టిన 36 లక్షలు ఇల్లు పూర్తి కాకుండా అరకొర పనులు జరిగాయని పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోతుందని అన్నారు. పేదలకు మూడు సెంట్లు స్థలాలు ఇవ్వాలని అ స్థలాలలో ఇల్లు కట్టిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పేదలకు ఇచ్చిన మాటను నిలుపుకోలేదని, ఇళ్ళ నిర్మాణానికి సరిపడా స్టీలు సిమెంటు ఇసుక ఆర్థిక సాయం సరిపోక జగనన్న కాలనీలో సగం లోనే నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప, శ్యామ్ ప్రసాద్, లక్ష్మీ దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లంబాడి హక్కుల పోరాట సమితి వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఘనంగా లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ వేడుకలు లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు మూడే శంకర్ నాయక్ ఆధ్వర్యంలో రాయచోటిలో శనివారం తాసిల్దార్ కార్యాలయం పక్కన ఉండే అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడే శంకర్ నాయక్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ కూడా గిరిజనుల పైన అనేక రకాల దాడులు జరుగుతున్నాయని ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో నాలుగు సంవత్సరాల కాలంలో గిరిజనులకు ఏ ఒక్క కార్యక్రమం అభివృద్ధి చేసిన పాపాన పోలేదని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కార్పొరేషన్ నిధులు ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు సబ్సిడీ రుణాలు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను కాలరాశి గిరిజనులకు కేటాయించాల్సిన బడ్జెట్అగ్రకులాలకు కేటాయించే గిరిజనుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 52 రద్దు చేయకపోతే దేశవ్యాప్త పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రామానుజులు. భారత నాస్తిక సమాజం రాయలసీమ కన్వీనర్ పల్లం తాతయ్య, పౌర హక్కుల నాయకులు అడ్వకేట్ రెడ్డయ్య, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాథ నాయక్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, మహిళా హక్కుల పోరాట సమితి ఝాన్సీ తదతరులు పాల్గొన్నారు.

ఐదోరోజుకు ఇంటింటికి నల్లారి కార్యక్రమం

- రాష్ట్రంలో సంచలనం రేపుతున్న టిడిపి మినీమేనిఫెస్టో
- బిసిల భద్రతకోసం ప్రత్యేక చట్టం
- పాసు పుస్తకం కలిగిన అన్నదాతకు ఏడాదికి రూ.ఇరవైవేలు
- ఇంటింటికి నల్లారి కార్యక్రమంలో కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: టిడిపి ఐదుకోట్ల మంది భవిష్యత్తు కోసం విడుదల చేసిన తొలి మినీ మ్యానిఫెస్టో రాష్ట్రంలో సంచలనం రేపుతూ చక్కర్లుకొడుతోందని ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని ఇంకా సినిమా చాలా ఉందని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.ఆయన కలికిరి పట్టణంలో టీబీ రోడ్డు,శీనయ్యకాలనీ,రామ్ నగర్ కాలనీ అమరనాథరెడ్డి కాలనీ ఇంటింటికి తిరిగి కర పత్రాలు పంచుతూ తెలుగు దేశంపార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టో గురించి వివరించారు.రాష్ట్రంలో యాభైశాతం ఉన్న బిసిల భద్రతకోసం తెలుగుదేశంపార్టీ ప్రత్యేక చట్టం తీసుకురావడం జరుగుతుందని అన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నపుడు చంద్రబాబు నాయుడు బిసిలకు కేబినెట్ హెూదా కల్పించారని అన్నారు. బిసి కులాల్లో అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్నారని వారిని ఆదుకోవడం కోసమే బిసిలకు ప్రత్యేక చట్టం తీసుకురావడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలో పాసు పుస్తకం కలిగిన అందరికి అన్నం పెట్టే అన్నదాత రైతుకు ఏడాదికి ఇరవైవేల రూపాయలు ఇచ్చి ఆదుకోవడం జరుగుతుందని మ్యానిఫెస్టోలో చాలా స్పష్టంగా తెలియ చేయడం జరిగిందని మనమంతా రైతు కుటుంబం నుంచి,రైతు కూలీల నుంచి వచ్చిన వారేనని రైతుల్ని ఆదు కోవడానికి ఐదేళ్లకు లక్ష రూపాయలు ఇస్తామని రాష్ట్రంలో రైతులకు మరిన్ని సేవలందించ డానికి తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉందని అన్నారు.పీలేరు నియోజకవర్గంపై పట్టు సాధించడానికి టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ,ఇంటింటి నల్లారి కార్యక్రమంలో పాల్గొని ప్రతి కుటుంబం నుండి వారి సమస్యలు తెలుసు కొంటూ,వారికి భరోసా కల్పిస్తూ కిషోర్ కుమార్ రెడ్డి దూకుడు పెంచారు.వైకాపా ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలులేక, తెచ్చిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులనుజగన్మోహన్ రెడ్డి పట్టించుకోక పోవడంతో ససేమిరా అంటున్న రైతులు వైకాపా ప్రభుత్వంపై రైతులు ఛీ కొడుతున్నారని, రైతుల్ని ఆదుకోవడంలో తెలుగు దేశంపార్టీ ఎప్పుడు ముందుంటుందని రైతుల పక్షపాతి తెలుగుదేశం పార్టీనే అంటూ ప్రజలకు వివరించారు. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నపుడు బిసిలు ఆర్థికంగా ఎదగడానికి కార్పోరేషన్ లు, ఏర్పాటుచేస్తే వాటిని రద్దుచేసి అగ్రవర్ణాలకు అవకాశం కల్పించి, సొమ్మొకడిది, సోకొకడిది అన్న చెందంగా బిసిలకు మోసం చేయడమే పనిగా పెట్టుకున్న వైకాపా ప్రభుత్వాన్ని ఓడించడానికి బిసిలు సిద్ధంగా ఉన్నారని బిసిలపై తరచూ దాడులు జరుగు తున్నాయని, వైసీపీ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకరరెడ్డి,మాజీ జడ్పిటీసీ నల్లారి చంద్రారెడ్డి,సర్పంచ్ ప్రతాప్ రెడ్డి,గుట్టమీదపల్లిసునీల్ కుమార్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు వసునూరి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు నిజాముద్దీన్,, మాజీ జడ్పిటీసీ మాలతి, గుండ్లూరు భాస్కరరెడ్డి,అవినాష్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు అగస్త్యేశ్వర, మైనార్టీ మండల అధ్యక్షులు మహల్ మున్వర్, మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ వైజాగ్ బాషా,సనావుల్లా, సైఫుల్లా,షర్ఫుద్దీన్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వర్మ, మాజీ కోఆప్షన్ మెంబర్ అఫ్రోజ్,టీడీపీ నాయకులు కార్యకర్తలు, నల్లారి అభిమానులు, అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

యువకుడు ఆత్మ హత్య

విశాలాంధ్ర- మదనపల్లి: ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మదనపల్లిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు. పట్టణంలోని బుగ్గ కాలువకు చెందిన నరసింహులు 23, సిటీఎం రోడ్డులోని ఎస్టేట్లో కాపురం ఉంటు న్నాడు. పూజారిగా పనిచేస్తున్న నరసింహులు ఒంటరి జీవితం పై విరక్తి చెంది, బుగ్గ కాలువ సమీపంలోని రంగారెడ్డి బావి దగ్గర అల్ల నేరేడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని బలవన్మరణం చెందాడు. సమాచారం అందుకున్న మదనపల్లి రూరల్ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించారు అనంతరం. జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై వెంకటేష్ తెలిపారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు నాక్ మరియు ఎన్.బి.ఎ అక్రిడిటేషన్ ప్రాసెస్ అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ ఎస్ మునిరత్నం హాజరయ్యారు. . ప్రస్తుత పోటీ ప్రపంచంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అత్యుత్తమ స్థాయి బోధన సౌకర్యాలను కల్పించడానికి నాక్ ,ఎన్.బి.ఎ మరియు అటానమస్ హెూదా తప్పనిసరి అని, తద్వారా ఎక్కువ ఉద్యోగ ,ఉపాధి అవకాశాలను కల్పించడానికి వీలవుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాక్ మరియు ఎన్.బి.ఎ ప్రక్రియ లోని వివిధ దశలు మరియు గ్రేడింగ్ వంటి అంశాలపై కూలంకుషంగా అధ్యాపకులకు అవగాహన కల్పించారు.శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం . సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హెూదా గుర్తింపు ద్వారా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, స్టార్టప్, ఇంకుబేషన్ సెంటర్లను స్థాపించవచ్చని తద్వారా విద్యార్థినీ విద్యార్థులకు మరియు అధ్యాపకు పరిశోధనా రంగం వైపు ఆసక్తి కనబరిచి ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవచ్చని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలాజీ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.